ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 18 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 119
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM




## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

### రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం

న్యూఢిల్లీ,ఏప్రిల్17(సాక్ష్యం): గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ

మిగతా 2 లో..



## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్17(సాక్ష్యం): భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది. మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు-

మిగతా 2 లో..

# ఫ్యూచర్ సిటీకి.. మారుబెనీ

## ఫ్యూచర్ సిటీలో మారుబెనీ పట్టుబడులు

- జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం
- వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- సీఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ
- సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందం
- కొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సీఎం

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు.

మిగతా 2 లో..

తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ వ్యాపార దిగ్గజం కంపెనీ మారుబెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది. టోక్యోలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆ కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై మాట్లాడుకున్నారు..



## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

- చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి
- పూర్తి వివరాలకు వారం సమయం కోరిన ప్రభుత్వం


న్యూఢిల్లీ,ఏప్రిల్17(సాక్ష్యం): పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు-,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు

మిగతా 2 లో..

## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక ప్రక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది.



అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

# బీజేపీని ఓడించడమే మా ప్రధమ లక్ష్యం


## కేసులతో కాంగ్రెస్ అగ్రనేతలను ఇరికించేయత్నం

## ఈడి కార్యాలయం ముందు ధర్నాలో మీనాక్షి నటరాజన్

- కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది
- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
- 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క
- రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు
- మోడీ తీరుపై మండిపడ్డ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్
- ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): బీజేపీని ఓడగొట్టడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పారు. నేషనల్ హెరాల్డ్ కేసు చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు- తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర

మిగతా 2 లో..



## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకులేదు

- ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్దంగా ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- ఆయారామ్.. గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే
- ఇందిర నుంచే ఫిరాయింపుల దుర్మార్గం
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే



కూలుస్తారని,మాజీ మంత్రి కేటీఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ- లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం

మిగతా 3 లో..




# సంపాదకీయం

## గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది. కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు– పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

## తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

### కడ్డీల రూపంలోకి దేవాలయ బంగారం
### వేయికిలోల బంగారాన్ని కరిగించి డిపాజిట్

**చెన్నై,ఏప్రిల్17(సాక్ష్యం):** తమిళనాడులోని వివిధ ఆలయాలకు చెందిన బంగారాన్ని ప్రభుత్వం కడ్డీల రూపంలోకి మార్చింది. దీనిని ఆయా బ్యాంకుల్లో నిల్వ చేశారు. 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన, నిరుపయోగంగా ఉన్న 1,000 కిలోలకు పైగా బంగారు వస్తువులను కరిగించినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. వాటిని 24 క్యారట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు– తెలిపింది. తద్వారా ఏటా రూ.17.81 కోట్లు వడ్డీ



రూపంలో ఆదాయం వస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. పెట్టుబడి ద్వారా వచ్చే వడ్డీని సంబంధిత ఆలయాల అభివృద్ధికే వినియోగిస్తామని తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. హిందూ , దేవాదాయ శాఖకు సంబంధించిన ఓ విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్ బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరు చొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు– చేశామన్నారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోని మరియమ్మన్ ఆలయం నుంచి గరిష్ఠంగా 424 కేజీల బంగారం వచ్చినట్లు– ప్రభుత్వం వెల్లడించింది. హెచ్ఆర్‌సీఈ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది. నిరుపయోగంగా ఉన్న వెండి, బంగారాలతో వడ్డీ ద్వారా ఆదాయం సమకూర్చాలన్నదే తమ లక్ష్యమని ప్రభుత్వం వెల్లడించింది. దీంతో ఆలయాల అభివృద్ధికి అవకాశం ఏర్పడనుందని పేర్కొంది.

# ఫ్యూచర్ సిటీకి.. మారుబెనీ

**మొదటిపేజీ తరువాయి..**

దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ–లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం–టె–ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు– ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷–లాంట్లను ఏర్పాటు– చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు–బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు–బడులను ఆకర్షించడంతో పాటు– నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ–కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ–లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు–లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ–గా ఫ్యూచర్ సిటీ–అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు–బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ



సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు–బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ– రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు– వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్–టు––ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ–ఏర్పాటు– చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

# బీజేపీని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**

విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుందని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని పంపినట్లు ఆమె తెలిపారు. మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగిందన్నారు. కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారని ఆమె అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు, కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి హరితమైన పరిస్థితులను తయారు చేస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన , ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటు–న్నారని ఆమె తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. నేషనల్ హెరల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటు–వంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటు–న్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు– విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని ఆమె ఉద్ఘాటించారు. కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జిషీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ–పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ–దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ–పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ– కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

**మొదటిపేజీ తరువాయి..**

అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

**మొదటిపేజీ తరువాయి..**

(1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు- పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, ÷ఖ బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1-2 శాతం పెరిగాయి. అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇఊ÷ూ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. భారతీ ఎయిర్-టె-ల్, ఒఊఒఊఒ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించగా, విప్రో, హీరో మోటోకార్ప్, -టె-క్ మహీంద్రా, కోల్ ఇండియా ఇంకా ఓ÷ఔ స్టీల్ నష్టపోయాయి.

## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

**మొదటిపేజీ తరువాయి..**

గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు– డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు– ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిపై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు–వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు–వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన
# ఖర్మ మాకులేదు

మొదటిపేజీ తరువాయి..

కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం




తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సీబీఐ, సీజేసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోదీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోదీ తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోదీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఈఎం కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ...ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయా రామ్.. గయా రామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ- చేశాం. 26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో పది మందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్డుపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద పెద్ద నియంతల్ని ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓ పిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

## మెట్రోకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి
## జైకా ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు-. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో



జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు- ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ పాటు- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు- , అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# కంచె గచ్చబౌలి భూములను కాపాడాం

## పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు-పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ-ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు- పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

# జీడిమెట్లలో విషాద ఘటన

## పిల్లను నరికి ఆత్మహత్యచేసుకున్న తల్లి

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారం ప్రాంతంలో ఓ హృదయ విదారక ఘటన చోటు-చేసుకుంది. కుటుంబ కలహాలతో మానసికంగా చితికిపోయిన ఓ తల్లి, తన ఇద్దరు చిన్నారులను వేట కొడవలితో నరికి, అనంతరం బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దారుణ ఘటన మృతిచెందిన తల్లి తేజస్విని రెడ్డిగా, ఆమె కుమారులు హర్షిత్ రెడ్డి (7), ఆశిష్ రెడ్డి (5) గా పోలీసులు వెల్లడించారు. తేజస్విని తన చిన్న కొడుకు ఆశిష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు రామ్రాజ్ అసుపత్రికి తరలించారు. అయితే మార్గ మధ్యలోనే ఆశిష్ మృతి చెందాడు. అయితే.. హర్షిత్ రెడ్డి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తేజస్విని రెడ్డి, ఈ ఘటనకు ముందు ఆరుపేజీల సూసైడ్ నోట్ రాసి ఉంచింది. సూసైడ్ నోట్ లో ఆమె తన మనోవేదనను, కుటుంబపరమైన ఒత్తిడులను వివరించినట్టు- సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలానికి బాలనగర్ డీసీపీ, జీడిమెట్ల సీఐలు చేరుకుని క్లూస్ టీమ్ తో పరిశీలనలు చేపట్టారు. ఈ సంఘటన గాజులరామారంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.

**CHANGE OF NAME**

I, **SHYLAJA** D/o Kantilal, W/o Rajendra Kumar, Resident at 26-16-14, 5th Floor, Rajagopalachari Street, Jaihind Complex, E.V.Plaza, Governerpet, Vijayawada-520002. I have changed my name from **SHYLAJA to SHYLA JAIN** vide affidavit date **11.04.2025** before Advocate & Notary T.N. Bharathi, Tumakuru.

**PUNJAB & SIND BANK**
**(A Govt. of India Undertaking)**
పి.ఎస్.బి.

అస్సెట్ రికవరీ బ్రాంచ్, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001
ఫోన్: 040-24758063, ఇ-మెయిల్: h1558@psb.co.in

## ఇ-వేలం అమ్మకం నోటీసు
### స్థిర చరాస్తులు

| | |
|---|---|
| తనఖా పెట్టిన ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం | : 19-05-2025 ఉ॥ 11 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు |
| ఇఎండి మరియు డాక్యుమెంట్లను సమర్పించడానికి చివరి తేదీ & సమయం | : 26.05.2025 సా॥ 5 గం॥ల వరకు |
| ఇ-వేలం/అమ్మకం తేదీ మరియు సమయం | : 28.05.2025 ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు |

**I) M/s ఓం శ్రీ భవాని ఇండస్ట్రీస్ -**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క రూల్ 6(2) చరాస్తులు మరియు 8(6) స్థిరాస్తుల నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు. క్రింద వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడినట్లు ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత, తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం **https://baanknet.com** ద్వారా ఎలక్ట్రానిక్ మోడ్‌లో నిర్వహించబడుతుంది మరియు పంజాబ్ & సింద్ బ్యాంక్ యొక్క సెక్యూర్డ్ అప్పుల రికవరీకి **26.05.2025 సాయంత్రం 5.00 గంటల** లోపు బిడ్‌ను సమర్పించాలి **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై ఆధారంగా విక్రయించడం జరుగుతుంది, **మొత్తం రూ.3,46,80,610.53.** (రూపాయలు మూడు కోట్ల నలభై ఆరు లక్షల ఎనభై వేల ఆరు వందల పది మరియు యాభై మూడు పైసలు మాత్రమే) 01.09.2019 వరకు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చు మొదలైన వాటితో పాటు 01.09.2019 నుండి భవిష్యత్తు వడ్డీ, ఖర్చు మరియు ఛార్జీలతో సహా రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారు **శ్రీ వడ్నాల రామ్మోహన్ & శ్రీ వడ్నాల మమత** ప్రాతినిధ్యం వహిస్తున్న **మెస్సర్స్ ఓం శ్రీ భవాని ఇండస్ట్రీస్** నుండి **17.10.2024 & 22-01-2025** తేదీలలో SARFAESI చట్టం, 2002 ప్రకారం బిడ్ క్ర.సం. 1 నుండి 3 వరకు క్రింద పేర్కొన్న ఆస్తులను అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకోవడం జరిగింది.

**II) M/s శ్రీ దుర్గా భవాని పాలిమర్స్ -**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క రూల్ 6(2) చరాస్తులు మరియు 8(6) స్థిరాస్తుల నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర చరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు. క్రింద వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడినట్లు ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత, తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం **https://baanknet.com** ద్వారా ఎలక్ట్రానిక్ మోడ్‌లో నిర్వహించబడుతుంది మరియు పంజాబ్ & సింద్ బ్యాంక్ యొక్క సెక్యూర్డ్ అప్పుల రికవరీకి **26.05.2025 సాయంత్రం 5.00 గంటల** లోపు బిడ్‌ను సమర్పించాలి **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై ఆధారంగా విక్రయించడం జరుగుతుంది, **మొత్తం రూ.10,57,82,559.48** (రూపాయలు పది కోట్ల యాభై ఏడు లక్షల ఎనభై రెండు వేల ఐదు వందల యాభై తొమ్మిది మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే) 01.04.2019 వరకు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చు మొదలైన వాటితో పాటు 01.04.2019 నుండి భవిష్యత్తు వడ్డీ, ఖర్చు మరియు ఛార్జీలతో సహా రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారు **శ్రీ వడ్నాల రామ్మోహన్, శ్రీ వడ్నాల మమత, వడ్నాల కౌసల్య** ప్రాతినిధ్యం వహిస్తున్న **మెస్సర్స్ శ్రీ దుర్గా భవాని పాలిమర్స్** నుండి **17.10.2024** తేదీలో SARFAESI చట్టం, 2002 ప్రకారం **బిడ్ క్ర.సం. 4 నుండి 6 వరకు** క్రింద పేర్కొన్న ఆస్తులను అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకోవడం జరిగింది.

| బిడ్ క్ర. సం. | సెక్యూర్డ్ అసెట్స్ షెడ్యూలు | రిజర్వ్ ధర (రూ.) లక్షలలో | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.) లక్షలలో | బిడ్ పెంపు అమౌంట్ (రూ.) లక్షలలో |
|---|---|---|---|---|
| 1 | **వరంగల్ అర్బన్** జిల్లాలోని **ఐడిఎ రాంపూర్‌లోని** సర్వే నెం. 337లోని **ఇండస్ట్రియల్ ప్లాట్,** ప్లాట్ నెం.243లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1160/2005 తేదీ 29.12.2005 ప్రకారం విస్తీర్ణం 2703.00 చదరపు గజాలు **ఆస్తి సరిహద్దు : ఉత్తరం:** 18 మీటర్ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.242, **తూర్పు :** స్టోర్ షెడ్ & ఓహెచ్‌టి ప్లాట్ నెం.244, **పడమర:** 12 మీటర్ల వెడల్పు రోడ్డు. | 140.86 | 14.08 | 0.50 |
| 2 | **వరంగల్ అర్బన్** జిల్లా-506001లోని **సుబేదారి హన్మకొండ**లోని ఎక్సైజ్ కాలనీలోని వడ్డేపల్లి గ్రామంలోని రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6894/17 తేదీ: 31.07.2017 ప్రకారం సర్వే నెం.51లోని ప్లాట్ నెం.278లో 300 చదరపు గజాల విస్తీర్ణంలో ఇల్లు నెం.2-7-434 ఉంది. **ఆస్తి సరిహద్దు : ఉత్తరం:** ప్లాట్ నెం.277లోని శ్రీ విజయ్ కుమార్ ఇంటి నెం.2-7-435 **దక్షిణం:** ప్లాట్ నం. 279లోని శ్రీ మణి మేకల ఇంటి నం. 2-7-433 తూర్పు: శ్రీ రంగయ్య చారి యొక్క ఓపెన్ ప్లాట్ నం. 272 **పడమర:** 30-0 వైడ్ రోడ్ | 193.97 | 19.39 | 0.50 |
| 3 | మున్సిపల్ ఇంటి నెం.1- 2-19 & 20 గగన్ మహల్ రోడ్, **దోమల్‌గూడ, హైదరాబాద్,** రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1471/2013 తేదీ. 18.03.2013. బ్లాక్ E యొక్క 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.E-205 కలిగిన 1696.50 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, 2899.25 చదరపు గజాల స్థలంలో 50 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటా ఇల్లు, **ఆస్తి సరిహద్దు : ఉత్తరం:** ఫ్లాట్ నం.204 డి బ్లాక్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** మెట్లు మరియు కారిడార్ | 109.43 | 10.94 | 0.50 |
| 4 | **GWMC H.No.2-7-593** (ప్లాట్ నం.123, Sy.No.407లో వడ్డేపల్లి రెవెన్యూ విలేజ్ , ఎక్సైజ్ కాలనీ, సుబేదారి, హన్మకొండ, వరంగల్ జిల్లా వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.18/2017 ప్రకారం 300.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ ఉన్న ఇల్లు. **ఆస్తి సరిహద్దు : ఉత్తరం:** ఇంటి నం.2-7-594 (ప్లాట్ నం.124లో), **దక్షిణం:** ఇంటి నం.2-7-592 (ప్లాట్ నం.122లో), **తూర్పు:** ఇంటి నం.2-7-605 (ప్లాట్ నం.134లో), **పడమర:** 40'-0'' వెడల్పు గల రోడ్డు. | 174.08 | 17.40 | 0.50 |
| 5 | **ఇండస్ట్రియల్ ప్లాట్, ప్లాట్ నెం.** 242లో సర్వే నెం. 337, **ఐడిఎ రాంపూర్, వరంగల్** అర్బన్ జిల్లా రిజిస్ట్రేషన్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ 1081/2005 తేదీ 15.12.2005 & సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ 574/1993 తేదీ 02.09.1993 ప్రకారం 2592.92 చదరపు అడుగుల విస్తీర్ణం. **ఆస్తి సరిహద్దు : ఉత్తరం:** ప్లాట్ నెం.243, దక్షిణం: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.241, పశ్చిమం: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు. | 151.33 | 15.13 | 0.50 |
| 6 | **వరంగల్ (యు)** జిల్లాలోని **ఐడిఎ రాంపూర్‌లోని** సర్వే నెం. 337లోని **ఇండస్ట్రియల్ ప్లాట్, ప్లాట్** నెం.232లో రిజిస్ట్రేషన్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ ప్రకారం. 1039/2016 తేదీ 11.04.2016 ప్రకారం 2583.36 చదరపు గజాలు విస్తీర్ణం. **ఆస్తి సరిహద్దు : ఉత్తరం:** ప్లాట్ నెం.233, **దక్షిణం:** ప్లాట్ నెం.231, **తూర్పు:** 12 మీటర్ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.228. | 179.33 | 17.93 | |
| | **వరంగల్** అర్బన్ జిల్లా, **ఐడిఎ రాంపూర్,** సర్వే నెం. 337లోని **ఇండస్ట్రియల్ ప్లాట్, ప్లాట్ నెం. 240** (సైట్-ఎ)లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.621/2015 తేదీ 30.10.2014 ప్రకారం విస్తీర్ణం 2817.80 చదరపు గజాలు. **ఆస్తి సరిహద్దు : ఉత్తరం:** ప్లాట్ నెం.245, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.239, **పడమర:** ప్లాట్ నెం.241. | 187.34 | 18.73 | |
| | హైపోథెకేటెడ్ ప్లాంట్ & మెషినరీ మెస్సర్స్ **దుర్గా భవాని పాలిమర్స్ - టార్పాలిన్ యొక్క మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్** సర్వే నం. 337, ప్లాట్ నం. 232, ఐడిఏ రాంపూర్, రాంపూర్ గ్రామం, మడికొండ, ధర్మసాగర్ మండలం, వరంగల్. **ప్లాంట్ & మెషినరీ ఉన్న ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 233, **దక్షిణం:** ప్లాట్ నం. 231, **తూర్పు:** 12 మీటర్ల వెడల్పు గల రోడ్డు, **పడమర:** ప్లాట్ నం. 228 (ప్రాపర్టీ వివరణ క్రింది పట్టికలో) | 240.87 | 24.08 | |
| | ***గమనిక: బిడ్ క్ర.సం. 6 (భూమి & భవనాలు) & (యంత్రాలు & పరికరాలు) లో పేర్కొన్న ఐటమ్స్ ఒకే బిడ్‌లో కలిసి అమ్మబడతాయి.** | మొత్తం రూ.607.54 | మొత్తం రూ.60.76 | 0.50 |

| క్ర.సం. | ప్రాపర్టీ వివరణ - టార్పాలిన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ |
|---|---|
| 1 | ఎక్స్‌ట్రూషన్ కోటింగ్ ప్లాంట్ మోడల్ JP 80 CRT 2200 JP ఎక్స్‌ట్రూషన్ లిమిటెడ్ 27.06.2017 0321 |
| 2 | ప్లాస్టిక్ ఎక్స్‌ట్రూషన్ మెషినరీ JP 80 R 250/1100 JP ఎక్స్‌ట్రూషన్ లిమిటెడ్ 27.06.2017 0322 |
| 3 | ప్లాస్టిక్ ఎక్స్‌ట్రూషన్ పార్ట్స్ JP ఎక్స్‌ట్రూషన్ లిమిటెడ్ 23.11.2017 498 |
| 4 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ Jaiko 6 JAIKO ఇండస్ట్రీస్ 29.06.2017 092 |
| 5 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ Jaiko 6 JAIKO ఇండస్ట్రీస్ 29.06.2017 093 |
| 6 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ Jaiko 6 JAIKO ఇండస్ట్రీస్ 29.06.2017 094 |
| 7 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ LF - 812 JAIKO ఇండస్ట్రీస్ 25.06.2017 GSTJ1015 |
| 8 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ LF - 812 JAIKO ఇండస్ట్రీస్ 08.08.2017 GSTJ1027 |
| 9 | సర్క్యులర్ వీవింగ్ మెషిన్ LF - 812 JAIKO ఇండస్ట్రీస్ 19.08.2017 GSTJ1036 |
| 10 | పార్ట్స్ ఆఫ్ సర్క్యులర్ లూమ్స్ JAIKO ఇండస్ట్రీస్ 01.09.017 GSTJ1043 |
| 11 | 36" వీవింగ్ రింగ్ JAIKO ఇండస్ట్రీస్ 21.09.2017 GSTJ1058 |
| 12 | 2 Head T1, 2 హెడ్ టార్పాలిన్ సీలింగ్ మెషిన్ POLYSEAL ఇంజినీర్స్ ప్రై. లి. 24.06.2017 12-2017-18 |
| 13 | 6 హెడ్ టార్పాలిన్ సీలింగ్ మెషిన్ POLYSEAL ఇంజినీర్స్ ప్రై. లి. 24.06.2017 13-2017-18 |
| 14 | Auto Stappling M/c POLYSEAL ఇంజినీర్స్ ప్రై. లి. 17.11.2017 41 |
| 15 | 200 KVA Static Converter పవర్ మైక్రో సిస్టమ్స్ ప్రై. లి. 26.06.2017 00685 |
| 16 | కూలింగ్ టవర్ ఫ్రాంక్ టెక్నాలజీస్ ప్రై. లి. 28.06.2017 290 |
| 17 | 3TR చిల్లర్ & స్క్రూ కంప్రెసర్ ఆర్మ్ స్ట్రెంత్ ఇండస్ట్రీస్ లి. 28.06.2017 289 |
| 18 | ఆర్మ్ స్ట్రెంత్ Ginza Machinery Mig Co., --- ASIC 000123/1718 |
| 19 | బ్రాండ్ స్విచింగ్ మెషిన్ Ginza Machinery Mig Co., --- GINZA\0540/1718 |
| 20 | Table for Sewing Ginza Machinery Mig Co., --- GINZA\0541/1718 |
| 21 | Ele Clutch Motor Ginza Machinery Mig Co., --- GINZA\0542/1718 |
| 22 | 3 Tone SGEOT క్రేన్ మెటీరియల్ A.N. Engineering's 25 17.10.2017 |
| 23 | 3 Tone SGEOT క్రేన్ మెటీరియల్ A.N. Engineering's 28 11.11.2017 |
| 24 | ఐలెట్స్ పంచింగ్ మెషిన్ కె.కె. ట్రేడింగ్ కం., 78 28.10.2017 |
| 25 | వివిధ విద్యుత్ ఉపకరణాలు లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ --- 12.01.2016 |
| 26 | వివిధ విద్యుత్ ఉపకరణాలు లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ --- 12.01.2016 |
| 27 | వివిధ విద్యుత్ ఉపకరణాలు లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ --- 12.01.2016 |

**నిబంధనలు & షరతులు**

1. ఆన్‌లైన్ ఇ-వేలం వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా అనగా **https: //baanknetcom** ద్వారా అందించబడిన తేదీ మరియు సమయంలో నిర్వహించబడుతుంది. ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు చెల్లుబాటు అయ్యే ఇమెయిల్ ID మరియు మొబైల్ నంబర్‌ను ఉపయోగించి **https://baanknet.com** ద్వారా నమోదు చేసుకోవాలి. ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు వారి KYC డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ మరియు అప్‌లోడ్ ఫార్మాలిటీలను ముందుగానే పూర్తి చేయాలి.
2. EMD చెల్లింపు: ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు వారి ఇమెయిల్-ఐడి మరియు మొబైల్ నంబర్‌ను ఉపయోగించి పోర్టల్ **(https://baanknet.com)** లో నమోదు చేసుకోవాలని అభ్యర్థించబడింది. e-KYC ప్రక్రియ Digilocker ద్వారా చేయాలి మరియు KYC ధృవీకరణ పూర్తయిన తర్వాత, ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు లాగిన్ అయి EMD చెల్లింపు చేయవచ్చు. EMD చెల్లింపు కోసం బిడ్డర్లు/కొనుగోలుదారులు కొనుగోలుదారుగా లాగిన్ అయిన తర్వాత పోర్టల్‌లో అందించిన కొనుగోలుదారు మాన్యువల్ ద్వారా మార్గనిర్దేశం చేయబడతారు. చెల్లింపు గేట్‌వే ద్వారా మరియు చలాన్‌లను సృష్టించడం ద్వారా మరియు మొత్తాన్ని వాలెట్‌లో డిపాజిట్ చేయడం ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు. నిర్ణీత సమయానికి ముందే చెల్లింపు జరిగేలా చూసుకోవాలి. ఆసక్తిగల బిడ్డర్ ఇ-వేలం ముగిసే ముందు **https://baanknet.com,** వేలం పోర్టల్‌లో ప్రీ-బిడ్ EMDని డిపాజిట్ చేయాలి. EMD ఎటువంటి వడ్డీ కలిగి ఉండదు, విజయవంతం కాని బిడ్డర్ల EMD వాపసు కోసం, బిడ్డర్ https://baanknet.comకి లాగిన్ అవ్వడం ద్వారా మరియు కొనుగోలుదారు మాన్యువల్‌లో ఇవ్వబడిన రీఫండ్ కోసం విధానాన్ని అనుసరించడం ద్వారా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ నుండి ఆన్‌లైన్‌లో అభ్యర్థన పంపాలి. విజయవంతం కాని బిడ్డర్ యొక్క EMD మొత్తాన్ని వడ్డీ లేకుండా తిరిగి చెల్లిస్తారు.
3. బిడ్డింగ్ చేస్తున్నప్పుడు బిడ్డర్ పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లో పేర్కొన్న జాబితా నుండి ఆఫర్ సమర్పించబడిన ఆస్తిని ఎంచుకోవాలి మరియు బిడ్డర్ నేరుగా ఆస్తి IDని నమోదు చేయవచ్చు. **సందేహాల కోసం నంబర్-8291220220 & ఇమెయిల్ ఐడి: supportbaanknet@psballiance.com ని సంప్రదించండి. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కోసం, దయచేసి https://baanknet.com** యొక్క హోమ్ పేజీలో అందించిన కొనుగోలుదారు మాన్యువల్ లింక్‌ను చూడండి.
4. **బిడ్డర్ యొక్క ఇ-వాలెట్ బిడ్డింగ్ సమయంలో ఇఎండి మొత్తానికి సమానమైన లేదా అంతకంటే ఎక్కువ బ్యాలెన్స్ కలిగి ఉండాలి.**
5. ఇ-వేలం సమయంలో, బిడ్డర్లు చివరి బిడ్ కోట్ కంటే తరువాతి బిడ్డింగ్‌లో అధిక బిడ్‌ను అందించడానికి అనుమతించబడతారు మరియు బిడ్ మొత్తంలో పెరుగుదల ఇంక్రిమెంట్ మొత్తాన్ని పేర్కొనాలి. బిడ్డర్లకు వరుస అధిక బిడ్‌ను కోట్ చేయడానికి పది నిమిషాల సమయం ఇవ్వబడుతుంది మరియు చివరి అత్యధిక బిడ్‌కు పది నిమిషాల గడువు ముగిసిన తర్వాత ఏ బిడ్డర్ అయినా అధిక బిడ్‌ను అందించకపోతే, ఇ-వేలం ముగించబడుతుంది.
6. అమ్మకపు నోటీసు, ఇ-వేలం యొక్క నిబంధనలు & షరతులు, ఇ-వేలం యొక్క కార్యాచరణ భాగంపై సహాయ మాన్యువల్‌ను సరిగ్గా చదవడం ఉద్దేశించిన బిడ్డర్(లు) బాధ్యత.
7. అధీకృత అధికారి ద్వారా ఇ-వేలం ఖరారు చేసిన తర్వాత, విజయవంతమైన బిడ్డర్‌కు పైన సూచించబడిన సర్వీస్ ప్రొవైడర్ ద్వారా సర్వీస్ ప్రొవైడర్‌తో నమోదు చేయబడిన SMS / ఇమెయిల్ ద్వారా సమాచారం అందించబడుతుంది.
8. సెక్యూర్డ్ ఆస్తిని రిజర్వ్ ధర కంటే తక్కువకు విక్రయించకూడదు.
9. విజయవంతమైన వేలం కొనుగోలుదారు/బిడ్డర్ వేలం ఖరారు/ముగిసిన వెంటనే అంటే అదే రోజున లేదా తదుపరి పని దినం తర్వాత బిడ్ మొత్తంలో 25% ఇరవై ఐదు శాతం (అంటే ముందుగా డిపాజిట్ చేసిన EMD మొత్తంతో సహా) డిపాజిట్ చేయాలి. బిడ్/కొనుగోలు ధర యొక్క మిగిలిన మొత్తాన్ని విజయవంతమైన వేలం కొనుగోలుదారు/బిడ్డర్ ఆస్తి అమ్మకాన్ని నిర్ధారించిన పదిహేనవ రోజు లేదా ఆలోపు అధీకృత అధికారికి చెల్లించాలి లేదా కొనుగోలుదారు మరియు సెక్యూర్డ్ రుణదాతల మధ్య వ్రాతపూర్వకంగా అంగీకరించబడిన పొడిగించిన వ్యవధి, ఏ సందర్భంలోనైనా మూడు నెలలు మించకూడదు. నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని డిపాజిట్ చేయడంలో విఫలమైతే, విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన మొత్తాన్ని బ్యాంకుకు జప్తు చేస్తారు మరియు అధీకృత అధికారికి ఆస్తి యొక్క కొత్త వేలం/అమ్మకాన్ని నిర్వహించే స్వేచ్ఛ ఉంటుంది మరియు డిఫాల్ట్ చేసిన బిడ్డర్‌కు జప్తు చేయబడిన మొత్తం మరియు ఆస్తిపై ఎటువంటి క్లెయిమ్ ఉండదు.
10. చెల్లింపు డిఫాల్ట్: పైన పేర్కొన్న విధంగా అదే రోజు లేదా తదుపరి పని దినాన బిడ్ మొత్తంలో 25% (EMDతో సహా) చెల్లించకపోవడం మరియు / లేదా నిర్ణీత సమయంలోపు బ్యాలెన్స్ బిడ్ మొత్తంలో 75% చెల్లించకపోవడం వలన ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఆటోమేటిక్‌గా రద్దు చేయబడుతుంది. విజయవంతమైన బిడ్డర్ చెల్లించిన EMD మరియు ఇతర డబ్బులను అధీకృత అధికారి బ్యాంకుకు జప్తు చేస్తారు మరియు డిఫాల్ట్ చేసిన కొనుగోలుదారు ఆస్తికి లేదా దానిని తరువాత విక్రయించబడే మొత్తంలో ఏదైనా భాగానికి సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను జప్తు చేస్తారు.
11. విజయవంతమైన బిడ్డర్ బ్యాంకుకు అమ్మకపు పరిహారాన్ని చెల్లించడం ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం TDSకి లోబడి ఉంటుంది మరియు విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తంలో మిగిలిన 75% డిపాజిట్ సమయంలో మాత్రమే TDS జమ చేయాలి.
12. బిడ్‌లో పేర్కొన్న పేర్లు కాకుండా, అమ్మకపు సర్టిఫికెట్‌లో పేర్లను ప్రత్యామ్నాయంగా చేర్చమని చేసే అభ్యర్థనను స్వీకరించరు. అమ్మకపు సర్టిఫికెట్ విజయవంతమైన బిడ్డర్ పేరుతో మాత్రమే జారీ చేయబడుతుంది.
13 ఆమోదయోగ్యంగా లేకపోతే, ఏవైనా / అన్ని బిడ్లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఎటువంటి కారణం చూపకుండా వేలం సమయంలో వేలం నిబంధనలను వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి / వాయిదా వేయడానికి / నిలిపివేయడానికి లేదా మార్చడానికి అధీకృత అధికారికి హక్కు ఉంది మరియు ఈ విషయంలో అతని నిర్ణయం తుది నిర్ణయం.
14. అమ్మకపు సర్టిఫికెట్ జారీకి సంబంధించి DRT/DRAT/ హైకోర్టు లేదా మరే ఇతర కోర్టు జారీ చేసిన ఏదైనా స్టే/ఇంజక్షన్/నిషేధ ఉత్తర్వు వద్ద అమ్మకపు సర్టిఫికెట్ జారీ చేయబడదు. ఇంకా, ఈ కాలంలో డిపాజిట్ చేసిన మొత్తంపై వడ్డీ చెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ చేసిన డిపాజిట్, అమ్మకపు ధృవీకరణ పత్రం అమలు అయ్యే వరకు, వడ్డీ లేని డిపాజిట్ ఖాతాలో ఉంచబడుతుంది. డిపాజిట్‌ను పాక్షికంగా లేదా పూర్తిగా/అమ్మకాన్ని రద్దు చేయమని ఎటువంటి అభ్యర్థనను స్వీకరించబడదు. DRT/DRAT/ హైకోర్టు లేదా మరేదైనా కోర్టు తదుపరి చర్యలను నిలిపివేసినట్లయితే, వేలం వాయిదా వేయబడవచ్చు లేదా రద్దు చేయబడవచ్చు మరియు దానిలో పాల్గొనే వ్యక్తులు అధీకృత అధికారి / బ్యాంకుపై నష్టపరిహారం, పరిహారం లేదా ఖర్చును క్లెయిమ్ చేసే హక్కును కలిగి ఉండరు.
15. కొనుగోలు చేయాలనుకునే కొనుగోలుదారు పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో లేదా బ్యాంకు వారి ఖర్చుతో తెలియజేసిన విధంగా ఆస్తిని తనిఖీ చేయవచ్చు. బ్యాంకు వద్ద అందుబాటులో ఉన్న ఫైల్ డాక్యుమెంట్ & ఓటర్ డాక్యుమెంట్ గురించి తనిఖీ కోసం, ఉద్దేశించిన బిడ్డర్లు కార్యాలయ సమయాల్లో పంజాబ్ & సింద్ బ్యాంక్ శాఖను సంప్రదించవచ్చు.
16. ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే ప్రాతిపదికన విక్రయిస్తున్నారు మరియు ఉద్దేశించిన బిడ్డర్లు బ్యాంకు ఛార్జీతో పాటు అమ్మకపు పన్ను, ఎక్సైజ్ / GST / ఆదాయపు పన్ను వంటి ఏదైనా అధికారం యొక్క భారాలు మరియు క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిలు / జమలకు సంబంధించి వారి స్వంత వివేకవంతమైన స్వతంత్ర విచారణలు చేసి సంబంధిత రిజిస్ట్రార్ / SRO / రెవెన్యూ రికార్డులు / ఇతర చట్టబద్ధమైన అధికారులను ధృవీకరించాలి మరియు వారి బిడ్‌లను సమర్పించే ముందు ఆస్తిపై టైటిల్ స్వభావం, వివరణ, విస్తీర్ణం, నాణ్యత, పరిమాణం, కండీషన్, ఎన్‌కంబ్రెన్స్, తాత్కాలిక హక్కు, ఛార్జ్, చట్టబద్ధమైన బకాయిలు మొదలైన వాటి గురించి తమను తాము సంతృప్తి పరచుకోవాలి. ఈ-వేలం ప్రకటన ఎటువంటి నష్టాన్ని కలిగించదు.. మరియు బ్యాంకు యొక్క ఏదైనా నిబద్ధతను లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉన్నట్లు భావించబడదు. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏ మూడవ పక్ష భారాలు/క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. ఛార్జీలు/భారాల కోసం అమ్మకానికి ఉంచిన ఆస్తికి సంబంధించి, ఆస్తిపై లేదా మరే ఇతర విషయంపై ఎలాంటి నష్టాన్ని ఆన్‌లైన్ బిడ్ సమర్పించిన తర్వాత స్వీకరించరు.
17. అమ్మకానికి ఉంచిన ఆస్తికి సంబంధించి ఎటువంటి అనుమతి/లైసెన్స్, NOC మొదలైన వాటిని సేకరించడానికి బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించదు. అధీకృత అధికారులు/సెక్యూర్డ్ క్రెడిటార్ నీటి/సేవా ఛార్జీలు, బదిలీ రుసుములు, మున్సిపల్ కార్పొరేషన్‌కు విద్యుత్ బకాయిలు, కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి చెల్లించాల్సిన బకాయిలు లేదా పేర్కొన్న ఆస్తి అమ్మకానికి సంబంధించి మరియు/లేదా దానికి సంబంధించి ఏవైనా ఇతర బకాయిలు, పన్నులు, రుసుములు, బదిలీ రుసుములు వంటి ఏవైనా బకాయిలకు బాధ్యత వహించరు. విజయవంతమైన బిడ్డర్లు ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఆదాయపు పన్ను నిబంధనలను పాటించాలి మరియు వర్తించే రేట్ల ప్రకారం అధికారులకు పన్ను చెల్లించాలి.
18. బిడ్డర్ సరైన ఇంటర్నెట్ కనెక్షన్, పవర్ బ్యాకప్ మొదలైన వాటిని నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం లేదా సాంకేతిక లోపాలు లేదా ఇ-వేలాన్ని ప్రభావితం చేసే హేతుబద్ధమైన ఆకస్మిక పరిస్థితుల కారణంగా కలిగే ఏవైనా అంతరాయాలకు బ్యాంకు బాధ్యత వహించదు.
19. ఆస్తి బ్యాంకు సింబాలిక్ స్వాధీనంలో ఉండి, బిడ్డర్ ఆ ఆస్తిని సింబాలిక్ స్వాధీనంలో కొనుగోలు చేస్తుంటే, అది వారి స్వంత రిస్క్ మరియు బాధ్యత.
20. బిడ్ మొత్తం, EMD చెల్లుబాటు లేదా బిడ్డర్ యొక్క అర్హత, బిడ్డర్‌కు ప్రాతినిధ్యం వహించే వ్యక్తి అధికారం వంటి వాటికి సంబంధించి ఏదైనా వివాదం తలెత్తితే, అధీకృత అధికారి వివరణ మరియు నిర్ణయం తుది అవుతుంది. అటువంటి సందర్భంలో, బ్యాంకు తన స్వంత అభీష్టానుసారం అమ్మకాన్ని ప్రారంభించి, బ్యాంకు నిర్ణయించిన ఏ తేదీ మరియు సమయంలోనైనా ఆస్తిని మరోసారి అమ్మకానికి పెట్టే హక్కును కలిగి ఉంటుంది. ఏదైనా రకమైన వివాదం కోసం, బిడ్డర్ సంబంధిత శాఖ యొక్క సంబంధిత అధికారిని మాత్రమే సంప్రదించాలి.
21. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ నిర్ధారణకు లోబడి ఉంటుంది.
22. **ఈ అమ్మకం SARFAESI చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లో సూచించబడిన షరతు/నిబంధన/నియమాలకు లోబడి ఉంటుంది మరియు పైన పేర్కొన్న షరతులకు లోబడి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం ఎవరైనా భావి బిడ్డర్లు అధీకృత అధికారిని టెలిఫోన్ నంబర్ / మొబైల్ నంబర్ 9855227889కు కాల్ చేయవచ్చు.**

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క నియమం 6(2) / 8(6)/నిబంధన 9(1) కింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు**

దీనిని పైన పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క నియమం 6(2)/8(6) & రూల్ 9(1) ప్రకారం నోటీసుగా కూడా పరిగణించవచ్చు. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని రుణగ్రహీత/హామీదారులు ఇందుమూలంగా తెలియజేయబడుతున్నారు, లేకుంటే SARFAESI చట్టం, 2002లో నిర్దేశించిన నిబంధన ప్రకారం బ్యాంక్ ఆస్తిని విక్రయిస్తుంది.

**QR Codes**

సం/- అధీకృత అధికారి
పంజాబ్ & సింధ్ బ్యాంక్

తేది: 17-04-2025
ప్రదేశం: హైదరాబాద్

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

కవాడిగూడ, సాక్ష్యం న్యూస్( 17): కవాడిగూడ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ బాల ఆంజనేయ స్వామి స్వయంభు వెలసియున్న స్వామి వారి



ఆలయంలో. గత ఐదు రోజుల నుండి హనుమాన్ జయంతి ఉత్సవాలని. ఘనంగా నిర్వహించి బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు పాల్గొని. స్వామివారి అన్నదాన ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని. స్వామి వారి ప్రధాన ప్రధాన అర్చకులు. చిరునగారి పాండురంగ చార్యులు. వారి కుమారులు చిరంజీవి పంతులు. రాఘవేంద్ర చార్యులు. ఘనంగా నిర్వహించారు.

## విద్య ,వైద్యం ,రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యం: ఎస్పీ.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 17 ,(సాక్ష్యం న్యూస్ )
నిషేదిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యం అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. గురువారం ఆయన చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామం నుండి చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు నిర్మాణ పనులు పూర్తయిన 2 కిలోమీటర్ల బీటీ రోడ్డును సందర్శించారు.





అనంతరం చర్ల నుండి ద్విచక్ర వాహనాల ద్వారా పూసుగుప్ప వరకు ఇప్పటి వరకు పూర్తయిన , నిర్మాణంలో ఉన్న కాజ్ వే లు,కల్వర్ట్ ల పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సుమారుగా రూ.మూడు కోట్ల రూపాయల వ్యయంతో పూసుగుప్ప నుండి చత్తీస్గడ్ లోని రాంపురం , భి మారం గ్రామాలలో నివసించే ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఈ రోడ్డును నిర్మించడం జరిగిందని తెలిపారు.నిషేధిత మావోయిస్టులు ఆదివాసి ప్రజలను అభివృద్ధికి దూరం చేయాలని చూస్తున్నారన్నారు.ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ద్వారా వారికి విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.అతి త్వరలోనే పూసుగుప్ప, చెన్నాపురం గ్రామాలలో దాదాపుగా పూర్తయిన మొబైల్ హాస్పిటల్లను ప్రారంభించనున్నామని అన్నారు. ఆదివాసీ ప్రజలకు ఉపయోగపడే ఏ అభివృద్ధి కార్యక్రమాన్నైనా ముందుండి పూర్తి చేయడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లకు చెందిన చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న మిగిలిన నాయకులు సభ్యులు కూడా లొంగిపోయి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సిఐ రాజు వర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి , సిబ్బంది , తదితరులు,పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంపై అవగాహన..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 17,( సాక్ష్యం న్యూస్ ):
అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని వంద పడకల ప్రభుత్వ ఏరియాఆస్పత్రి డాక్టర్ అన్నారు .గురువారం అగ్నిమాపక వారోత్సవాల భాగంగా మణుగూరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల వద్ద డాక్టర్, సిస్టర్స్, నర్స్ ప్రజలకు అగ్ని ప్రమాదల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది విష్ణు గోవర్ధన్, వీరస్వామి రెడ్డి, ప్రవీణ్ కుమార్, తదితరులు, పాల్గొన్నారు.




# భూసమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి :కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 17 ,(సాక్ష్యం న్యూస్ ):
సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించడమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని అమలు చేయడం



జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు .గురువారం గుండాల మండలం ఆళ్లపల్లి గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ రూ.ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, రూ.ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు.భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలం లోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తహసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు



చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కో రారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కొత్తగూడెం ఆర్డీవో మధు, గుండాల తహసీల్దార్ ఇమాన్యుల్ , ఎంపీడీవో సత్యనారాయణ, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

# హెచ్ఎం ను సస్పెండ్ చేయాలి .. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 17,(సాక్ష్యం న్యూస్):
హెచ్ఎంను సస్పెండ్ చేయాలని%ఎ% పిడిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు మునిగేలా శివ ప్రశాంత్ , టీజీఏఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య , ఏ ఎస్ పి డివిజన్ అధ్యక్షులు మల్లు, దొర



ఎస్ఎఫ్ఐ సంద్రా ఉపేందర్ నాయకులు డిమాండ్ చేశారు .గురువారం రామచంద్రన్నపేట ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఘటనపై విద్యార్థి ,ఆదివాసి సంఘాలు స్పందిస్తూ విద్యార్థిని స్వగ్రామానికి వెళ్లి విద్యార్థిని విచారించారు. విద్యార్థిని నాగజ్యోతి చెప్పిన వివరాలనీ వారు తెలిపారు.వీడియో చూసి స్పందించిన ఐటీడీఏ అధికారులు మా ఇంటికి డిడి , డి సి డి ఓ ,ఏ టి డి ఓ అధికారులు వాళ్ళు న విచారణ చేయడానికి వచ్చారన్నారు. నన్ను వీడియో ఎలా చేశావు ఎవరన్నా చేయించారా నువ్వే చేసావా నీకు ఏవి ఇబ్బంది ఉన్నది నిజం చెప్పు అని నన్ను అడిగారు. నేను వీడియోని తీసి పెట్టింది వాస్తమని ఎవరు బలవంతంగా తీయమని నాకు చెప్పలేదని నేను ఆ వీడియోని అందరికీ అందజేయాలని ఆలోచనతో చేశానని నన్ను కులం పేరుతో ఇబ్బంది పెడుతున్నారని నేను డిడి మేడమ్ చెప్పానన్నారు. అనేక సందర్భాల్లో నన్ను తిడుతున్నారని ఇవన్నీ అందరికీ తెలియాలని ఈ వీడియోని లీడ్ చేశానని మేడం వాళ్ళకి చెప్పడం జరిగిందన్నారు . అనంతరం వారు మాట్లాడుతూ హెచ్ఎం పై ఏమి యాక్షన్ తీసుకుంటారో వేచి చూడాల్సి ఉందన్నారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మధ్య ఐక్యతను పెంచాలని కుల మతం భేదం లేకుండా అందరికీ ఒకే విద్యని అందించాలని విద్యార్థులకు కులాలతో కూడిన విద్యను కాకుండా నాణ్యమైన విద్యని స్వచ్ఛమైన విద్యని విద్యార్థుల మధ్య ఐక్యతను పెంచే విద్యని కులాల పేరు లేకుండా విద్యని అందించాలని వారు డిమాండ్ చేశారు. జరిగిన ఘటనపై ఐటిఐ అధికారులు డిడి,ఏటిడిఓ అధికారులు వచ్చి విద్యార్థులని విచారణ చేశారని వివరణ అడిగితే పొంతనలేని సమాధానం చెప్పి అక్కడ నుండి వెళ్లిపోయారని వారు అన్నారు. విద్యార్థిని ఇంటికి వెళ్లి జరిగిన ఘటనపై వివరణ తీసుకొని పూర్తిస్థాయి విచారణ చేయకుండానే వెడ్డి నుండి వెళ్లిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ నాయకులు అడిగినప్పుడు విద్యార్థిని ఒక్కొక్క సమాధానం చెబుతుందని వారంటూ హాస్టల్ కి వెళ్తున్నాము అని చెప్పి అధికారులు హాస్టల్ రాకుండా వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదని నాయకులు విమర్శించారు. ఐటిడిఏ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలనే సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని సమస్య జరిగినప్పుడు తూ తూ మంత్రంగా చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారు, కాబట్టి మళ్ళీ మళ్ళీ సమస్యలు నరావృతం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు ఎంక్వయిరీ చేసిన విషయాలని బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ఐదు రోజుల కిందట జరిగిన ఘటనపై పూర్తి సమాచారం హెచ్ఎం ఇవ్వకుండా ప్రవేట్ పంచాయతీ చేసి అగ్రిమెంట్ రాసుకొని ప్రవేట్ పంచాయతీకి హెచ్ఎమ్ కూడా వెళ్లడం దారుణమైన విషయమని వారన్నారు .ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ హాస్టల్లో సమస్య వచ్చినప్పుడు పై అధికారులకు తెలియజేయకుండా ఆ విషయాన్ని అక్కడే కప్పుపుచ్చే ప్రయత్నం చేస్తూ కాలం గడుపుతున్న హెచ్ఎం పై



ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకుంటారో అధికారులు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు .విద్యార్థిని సెల్ఫీ వీడియో విచారణ పూర్తి స్థాయిలో చేసి వేగవంతంగా సమస్యని పరిష్కారం చేయాలని వారు ఐటిడిఏ అధికారులని డిమాండ్ చేశారు. గర్ల్స్ ఆశ్రమ పాఠశాలలో అనేక సంవత్సరాల నుండి విద్యార్థి సంఘాలు ఆదివాసి సంఘాలు బాయ్స్ టీచర్స్ ని ఉ ంచకూడదని చెప్పినప్పటికీ అదే పద్ధతిలో ఐటిఐ అధికారులు కొనసాగించడం వలన ప్రతిసారి ప్రతి హాస్టల్లో సమస్యలు తలెత్తుతున్నాయని సాయంత్రం 6 దాటితే హాస్టల్లో బాయ్స్ టీచర్స్ ని ఉంచకుండా ప్రధాన బాధ్యత లల్లో నియామకాలు లేకుంటే సమస్యలు జరగకుండా ఉ ంటాయని వారు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఐటీడీఏ అధికారులు స్పందించి హెచ్ఎం ని సస్పెండ్ చేయాలని, గర్ల్స్ హాస్టల్ లో గర్ల్స్ హెచ్ఎం ని నియమించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ పెద్ద కురం బుర్రయ్యను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ కులాలతో విద్యని కాకుండా అందర్నీ సమానంగా చూడాలని పిల్లల దగ్గర కులాల గురించి మాట్లాడొద్దని, నాణ్యమైన విద్య అందించి వారిని మంచి భవిష్యత్తు ఉండేలా ఎదిగేలా తయారు చేయాలనిన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు దండుగుల రామ్ చరణ్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు దాసరి సాయన్న, విద్యార్థిని తల్లిదండ్రులు సురేష ,పార్వతి, గ్రామ పెద్ద మనుషులు తదితరులు, పాల్గొన్నారు.

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

**పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**

**భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక**

**భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు**

**భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 17(సాక్ష్యం న్యూస్):
భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలం కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం



సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉ ంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉ ంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉ ంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇంచార్జీ సురేష్, , ఎంపిడిఓ సుమన వాణి, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## పార్టీని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 17 ,(సాక్ష్యం న్యూస్ ):
బిఆర్ఎస్ పార్టీని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా చేయడం జరుగుతుందని పినపాక మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. గురువారం ఆయన ఏప్రిల్ 27 వ తేదీన వరంగల్లో జరగబోవు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజోత్సవ మహాసభకు ఆర్థిక అవసరాల నిమిత్తం ఒక్కరోజు కూలి పని చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీని తిరిగి ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## నీతి నిజాయితీకి నిలువుట అద్దం ఆదివాసి బిడ్డ పొదెం వీరన్న పై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు

### ఖబర్దార్ మైల జయరాం రెడ్డి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 17(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా అభ్యున్నతికి అత్యంత కృషి చేసిన వ్యక్తి సీనియర్ శాసనసభ్యుడిగా పనిచేసిన వీరన్న మా ఆదివాసీ జాతికే ఆదర్శం ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం రెండు




జిల్లాలలో కాంగ్రెస్ పార్టీని బతికించింది మా ఆదివాసీ గిరిజన నాయకుడు పొదెం వీరన్న అనే విషయాన్ని మరిచిపోయావా ఒక ఆదివాసి బిడ్డ మరణిస్తే కనీసం పరామర్శ కూడా వెళ్లలేని నువ్వు ఒక ఆదివాసీ నాయకుడు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేయడానికి వచ్చిన వ్యక్తిపై ఇలాంటి దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా కందిస్తున్నాం, నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం మండలంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు నాయకులు నీకు కనబడలేదా అని అడిగిన వాడివి ఎంతమంది కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఆయనతోపాటు వచ్చారని తెలుసుకోలేక పోయావా అసలు నిన్ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియమించింది ఎవరు అనేది మర్చిపోయావా సీనియర్ సీనియర్ అని చెప్పుకోవాల్సిన అవసరం వీరన్నకి మీకు లాగా లేదు ఆయన కాంగ్రెస్ పార్టీని బతికిచ్చాడు అన్న విషయం రాష్ట్రం మొత్తం తెలుసు గుర్తుంచుకో ఒక పరామర్శకు వెళ్ళినప్పుడు ఇతర పార్టీ నాయకులు కూడా అదే పరామర్శకు వస్తే దాన్ని కూడా విమర్శించే నీకు సంస్కారం ఈ మండల ప్రజలకు అర్థం అయిపోతుంది తన తోపాటు ప్రయాణం చేసిన వారిని వదిలేసే గుణం వున్న స్వార్థ నాయకులతో మీరు తిరుగుతున్నారు వీరన్న కాదు అది మా జాతి సంస్కారం కాదు భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ ములుగు లో బిఆర్ఎస్ పార్టీ అని మాట్లాడే ముందు నీ స్థాయి ఏంటో నువ్వు ఆలోచించుకో జయరాం రెడ్డి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అని ఎగరేసుకొని తిరిగే నాయకులు ఎవరు, పుట్టిన కాడి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారనేది మీ ఆత్మ విమర్శ చేసుకోండి వందల కోట్ల రూపాయలు డబ్బులు ఆశ చూపిన నీతి గల నిజాయితీ గల నాయకుడు కాబట్టే మా వీరన్న పార్టీ మారలేదు పార్టీ మారిన నాయకుల్ని ఎనకేసుకొని మీలాంటి వాళ్లు తిరగబట్టే కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు మరణించిన పరామర్శించలేని ఈ పరిస్థితి ములుగు నియోజకవర్గంలో దాపరించింది కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచే రాజకీయం అని మాట్లాడడానికి ఒక ఆదివాసి నాయకుడిని కించపరచడానికి నీకు ఎంత ధైర్యం ఇదే ప్రవర్తన గనక కొనసాగితే మంగపేట మండలంలో నిన్ను నీ కోటరీని తిరగనివ్వబోం ఖబడ్దార్ చూసు ఇలాంటి పిచ్చి మాటలు చిల్లర రాజకీయాలు మా మంగపేట మండలంలో చేస్తే ఊరుకోమ్ సహించబోమని ఇవాళ విరన్న ను అన్నోలు రేపు మా ఆదివాసి బిడ్డ సీతక్కను అనరా అని ఆదివాసి సంఘాలు వాపోయారు, ఆదివాసి నాయకులపై ఇలాంటి చిల్లర రాజకీయాలు మాట్లాడకుండా మానుకోవాలని వెంటనే పోదెం వీరన్న కు క్షమాపణ చెప్పాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, అన్నెబోయిన సమ్మయ్య, తోలేం నరసింహారావు, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, కొమరం రవి, తదితరులు పాల్గొన్నారు

## ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న బీజేపీ ..

### ఈడీ ని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్న మోదీ.

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 17 ఏప్రిల్ :
నేషనల్ హేరాల్డ్ కేసులో సోనియా,రాహుల్ పై ఈడి చార్జిషీట్ అన్యాయం.. ప్రజాక్షేత్రంలో బీజేపీ సంగతి తేల్చుతాం.. కక్ష్యపూరిత రాజకీయాలకు తెర దించుతాం... నీలం మధు ముదిరాజ్.. హైదరాబాద్ ఈడి ఆఫీస్ ఎదురుగా టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా.. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొన్న నీలం.. సిబిఐ, ఈడి లాంటి దర్యాప్తు




సంస్థలను అడ్డుపెట్టుకుని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రతిపక్షాల నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ఆరోపించారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈడి కార్యాలయం ఎదుట చేపట్టిన భారీ నిరసన కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్సీల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఈడి ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయిస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతూ ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. అడ్డగోలుగా బ్యాంకుల్ని ముంచిన కార్పొరేట్ వ్యాపారస్తులకు మద్దతునిస్తూ వారిని దేశం దాటిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలను నిండా ముంచుతుందన్నారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకుల పై తప్పుడు కేసులు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగడతామన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుల పై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.

# ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం

### అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం

### భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 17(సాక్ష్యం న్యూస్):
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, భూములపై వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో భూముల సమస్యలను పరిష్కరించడానికి ధరణి పోర్టల్ ఏర్పాటు చేయగా నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. గత చట్టంలోని అంశాలే కాకుండా మరో 14 నూతన అంశాలను పొందుపర్చి క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడానికి చట్టాన్ని ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, చట్టానికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు దరఖాస్తు చేసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించడానికి చర్యలు టి.ఎస్., అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి గురువారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో భూమిపై హక్కుల రికార్డుల చట్టం 2025 పై భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ పరిశీలించడమే కాకుండా కలెక్టర్ స్థాయిలో ప్రతి విషయాన్ని పరిశీలించి భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, చట్టానికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి గ్రామస్థాయిలో






ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలుపై పరిశీలించడానికి రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేయగా జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి గురువారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో భూమిపై హక్కుల రికార్డుల చట్టం 2025 పై భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రూపొందించడం జరిగిందని వివరించారు. 2014 సంవత్సరంలో సాదా బైనమా ద్వారా భూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోగా 2020 సంవత్సరంలో భూముల సమస్యలపై అత్యధిక దరఖాస్తులు వచ్చాయని, భూములపై హక్కు పత్రాలు పొందడానికి భూ భారతి చట్టం దోహదపడుతుందని అన్నారు. రైతులు సమర్పించే ప్రతి దరఖాస్తును మండల స్థాయి అధికారులు పరిశీలించడమే కాకుండా కలెక్టర్ స్థాయిలో ప్రతి విషయాన్ని పరిశీలించి భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటామని, దరఖాస్తు స్వీకరణ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.

భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించిన అనంతరం పూర్తిస్థాయిలో రికార్డులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, రెవెన్యూ సదస్సుల ఇన్చార్జి ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. భారతి చట్టం అమలుపై పరిశీలించడానికి రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేయగా జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడంతో జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ గతంలో భూముల సమస్యలను పరిష్కరించడానికి ధరణి పోర్టల్ ఏర్పాటు చేయగా నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. గత చట్టంలోని అంశాలే కాకుండా మరో 14 నూతన అంశాలను పొందుపర్చి క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడానికి చట్టాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు.

2014 సంవత్సరంలో సాదా బైనమా ద్వారా భూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోగా 2020 సంవత్సరంలో భూముల సమస్యలపై అత్యధిక దరఖాస్తులు వచ్చాయని, భూములపై హక్కు పత్రాలు పొందడానికి భూ భారతి చట్టం దోహదపడుతుందని అన్నారు. రైతులు సమర్పించే ప్రతి దరఖాస్తును మండల స్థాయి అధికారులు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు దరఖాస్తు చేసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, దరఖాస్తు స్వీకరణ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.

భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించిన అనంతరం పూర్తిస్థాయిలో రికార్డులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, రెవెన్యూ సదస్సుల ఇన్చార్జి ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అణచివేత ధోరణిని సహించం..

### సోనియా రాహువులపై వేసిన చార్జ్ షీట్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి

### రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు

సూర్యాపేట(సాక్ష్యం):
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విపక్షాల గొంతు అణిచివేయాలని చూస్తోందని, దాంట్లో కార్యక్రమాలకు వాడుకుంటుంటే తప్పేమిటో చెప్పాలని బిజెపి నాయకులను ఆయన నిలదీశారు. ఇది కాంగ్రెస్ పార్టీ అంతర్గత గాంధీల వెంట ఉన్నారనీ, ఈ బిజెపి ప్రేరిత ఇడి, ఐటి శాఖలు అక్రమ చార్జి షీట్ లతో ఏమి చేయలేరనీ, చట్టపరంగా న్యాయం



భాగంగానే సోనియా రాహుల్ గాంధీల పై అక్రమంగా కేసులు నమోదు చేసిందని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ ప్రధాన కార్యాలయం ఎదురుగా కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ, కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన మహాధర్నాలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక ను జవహర్ లాల్ నెహ్రూ స్థాపించారని, అది కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించారనీ, ఆ పత్రికను నష్టాలు రావడం వలన మూసివేయాలసి వచ్చిందనీ, ఆ ఆస్తులకు సంరక్షకులుగా ఉన్నటువంటి నేటి తరం కాంగ్రెస్ నేతలు, వాటిని ఇతరత్రా వ్యవహారం అని, ఇతర పార్టీల అంతర్గత వ్యవహారాల్లో తల దూర్చడం మంచిది కాదనీ ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను రాహూల్ గాంధీ ఎండ కడుతూంటే, ప్రజలలో ఎత్తి చూపుతుంటే, తట్టుకోలేక తీవ్ర అసహనంతో ఏం చేయాలో పాలుపోక దిక్కు తోచని స్థితిలో సోనియా రాహుల్ గాంధీల గొంతు నొక్కి తమ తప్పులను దాచే ప్రయత్నం చేస్తున్నారని చకిలం రాజేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ తమ మనసులో మాట అని చెప్పడమే తప్ప, తన మనసు మాట ఎపుడూ వినరనీ చకిలం ఎద్దేవా చేశారు. ఒక్కసారైనా నరేంద్రమోడీ తన మనసు మాట వినే ప్రయత్నం చేయకుండా ఆత్మవంచన చేసుకుంటారని ఆయన దుయ్య బట్టారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోనియా, రాహుల్ పరంగా ఎదుర్కొంటామనీ చకిలం రాజేశ్వర రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బెదిరింపు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, కాంగ్రెస్ నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, అభినయ్, బైరు శైలేందర్, కుమ్మరికుంట్ల వేణు గోపాల్, అలేటి మాణిక్యం, ధారావత్ వీరన్న నాయక్, చింతమళ్ళ రమేష్, పోలగాని బాలు గౌడ్, శబరీ నాథ్, నాగుల వాసు, రుద్రంగి రవి, నూకల సుదర్శన్ రెడ్డి, బత్తిని వెంకటేశ్వర్లు, కోణం రఘు, రెబల్ శ్రీనివాస్, పోలెబోయిన నర్సయ్య యాదవ్, చెరుకు రాము, తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, వెన్న మధుకర్ రెడ్డి, నరేష్ పిళ్ళే, అన్నమయ్య రాము, గద్దల శిరీష, బొజ్జ సంజయ్, చెరుకు సాయి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలు,గురుకులాల్లో పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి కలెక్టర్

### విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 17 ఏప్రిల్:
మనోరాబాద్ మండలం కూచారం కేజీ.బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీలో ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ.ఈ వర్షములతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు మెదక్ ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలో పరిశుభ్రత తో పాటు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో పాటు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మనోరాబాద్ మండలం కూచారం కేజీ.బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీలో ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్



చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ.ఈ నరసింహులు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు కేజీ.బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలోని వంట గదులు, వాష్ రూం లలో పరిశుభ్రత ను పరిశీలించారు. స్టోర్ రూం ను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ అందుబాటులో ఉందా?మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా ?అంటూ ప్రశ్నించారు. విద్యార్థినుల సానుకూల సమాధానం వ్యక్తం చేయడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల కేర్ తీసుకోవడం జరుగుతుందని విద్యార్థినిలకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం అందుతుందన్నారు. నాణ్యమైన గుణాత్మక విద్య అందించి విద్యార్థినులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు.

# భూ భారతి చట్టం రైతుల పాలిట వరం

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 17 ఏప్రిల్:
తూప్రాన్ లింగారెడ్డి గార్డెన్లో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు భూభారతి నూతన చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూములపై రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ పటిష్టమైన నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని



తెచ్చినట్లు ఆయన వివరించారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ మాత చట్టం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించినట్లు తెలిపారు. భూమాత చట్టం ద్వారా ప్రజలకు వేగంగా సేవలందించేందుకు ఈ ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో దాదాపు 70 నుండి 80 శాతం సమస్యలు భూములకు సంబంధించినవే వస్తున్నాయని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు పరిష్కరించడానికి అవకాశం కలిగిందని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని, కేవలం సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించడానికి అవకాశం ఉందని, ఈ నూతన చట్టం ద్వారా వచ్చే పిర్యాదు ఆధారంగా ఆర్డిఓ, కలెక్టర్ ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఏ విధంగా అయితే ఆధార్ కార్డు ఉందో భూములకు ప్రభుత్వం భూదార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సేవలు కూడా ఈ చట్టం ద్వారా అందించేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. పెండింగ్ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో జరుగుతున్న అవగాహన సదస్సుల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చట్టంపై సమగ్ర అవగాహన రావాలని ఆయన సూచించారు. ఈ చట్టం ద్వారా జరుచేయనున్న పాసు బుక్కులో భూ మ్యాపి కూడా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూఫ్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తాసిల్దార్, సంబంధిత రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు

# విద్యార్థులు కష్టపడి చదవాలి

జెడ్పిహెచ్ఎస్‌ను సందర్శించిన విద్యాధికారి





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 17 ,(సాక్ష్యం న్యూస్ ),** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా శాఖాధికారి వెంకటేశ్వర చారి అన్నారు .గురువారం ఆయన పినపాక మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగు సూచనలు అందించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు కష్టపడి చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ నాగరాజు శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి కె.నాగయ్య, సిబ్బంది, సీఆర్పీలు, తదితరులు, పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన పోదెం వీరన్న

– యాలం నర్సింహరావు మృతి చాలా బాధాకరం – భద్రాచలం మాజీ

– తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోడెం వీరయ్య



**మంగపేట ఏప్రిల్ 17 (సాక్ష్యం న్యూస్)** మంగపేట మండలం మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు యాలం నర్సింహరావు ఆత్మహత్యకు పాల్పడగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయిల ఆర్థిక సహాయం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోడెం వీరయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి బంధువులు కుడుముల లక్ష్మినారాయణ, తాటి కృష్ణ, నర్సింహులు, కొమరం రాంమూర్తి, చిట్టీమల్ల సమ్మయ్య, ముకుందం, పూజారి శ్రీనివాస్,అమిలి చంద్రం, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నరు

### రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్క

## కొండా సురేఖ పర్యటనను విజయవంతం చేయాలి

– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 17(సాక్ష్యం న్యూస్)** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో భూ భారతి కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ,పర్యాటక.దేవాలయ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ నేడు ఉదయం 08.30 గంటలకు గట్టమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అక్కడ నుండి వెంకటాపూర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్న సందర్భంగా ములుగు జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని ములుగు జిల్లాలో అన్ని మండలాల అధ్యక్షులతో,జిల్లా ముఖ్య నాయకులతో ములుగు జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటుగా జిల్లా, మండల అనుబంధ సంఘాల నాయకులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ పర్యావరణ సంస్థలు అభినందించిన నారాయణస్వామి




**పాండిచ్చేరి సాక్ష్యం న్యూస్:ద**పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణస్వామి చేతుల మీదుగా ప్రపంచ పర్యావరణ సంస్థ పోస్టర్ ఆవిష్కరణ పాండిచ్చేరిలో వారి గృహంలో ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ భద్ర గారు మరియు గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ రికగ్నేషన్ హై స్కూల్స్ కరస్పాండెన్స్ అసోసియేషన్ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ గారు చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా నారాయణస్వామి గారు మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సమస్య చేస్తున్న ఈ పోరాటాన్ని ప్రతి ఒక్కరు అభినందించాలి ప్రతి ఒక్కరి ఉద్యమంలో భాగస్వాములు కావాలని ముఖ్యంగా విద్యార్థులతో ప్రతిరోజు పాఠశాలలో జరుగుతున్న పర్యావరణ కార్యక్రమం నుంచి అడిగి తెలుసుకుని ఎంతో ఆనందం వ్యక్తపరిచారు భవిష్యలు తప్పకుండా పాండిచ్చేరిలో తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతకి ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతినిత్యం కూడా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ కార్యక్రమాలు అధికారికంగా ప్రతిరోజు నిర్వహిస్తామని ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి గారు తెలియజేశారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సిహెచ్ భద్ర గారు మాట్లాడుతూ నారాయణస్వామి లాంటి ఒక విజన్ ఉందని గొప్ప నాయకుడు మనదేశంలో ఉండడం మనందరికీ అదృష్టం వారు ఎంతో గొప్ప మేధావి పరిపాల ఎన్నో సంస్కరణ తీసుకొచ్చారు పాండిచ్చేరిని దేశంలోని అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్ది సుస్థిరమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శవంతమైన పాలు అందించిన నాయకుడు పాండిచ్చేరి ప్రాంతానికి ప్రజలు ముఖ్యమంత్రి ఎన్నుకుంటారు ఎన్నుకోవాలని సందర్భంగా ప్రజలకు చేశారు భవిష్యత్తులో ప్రపంచ పర్యావరణ సంస్థ చేయబోయే కార్యక్రమాలకు పార్టీ తరపున వారి కార్యకర్తలు తరపున సంపూర్ణమైన మద్దతు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## మచ్చ బొల్లారంలో భారీ అగ్రి ప్రమాదం

**అల్వాల్ ఏప్రిల్ 17 (సాక్ష్యం న్యూస్)** మచ్చ బొల్లారం 133 డివిజన్లోని సాయి రెడ్డి నగర్ కాలనీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఫంక్షన్స్ కు డెకరేషన్ చేసే సామాను పెట్టుకునే గోదాంలో అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో దాదాపుగా 5 లక్షల పైగా నష్టం జరిగిందని యజమానులు తెలిపారు. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని చెబుతున్నారు. ప్రమాదం జరిగిన స్థలానికి ఫైర్ ఇంజన్ వెంటనే వచ్చి మంటలను ఆర్పేశారు. అగ్ని ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వమే మమ్ములను ఆదుకోవాలని యాజమాన్యం ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



### మంత్రుల పర్యటన ఏర్పాట్లను

## పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 17(సాక్ష్యం న్యూస్)** భూభారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన వెంకటాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నందున నేపథ్యంలో వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా శుక్రవారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి రెవిన్యూ సదస్సును మండల కేంద్రం లో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ లో ఏర్పాట్ల ను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. మంత్రులు పాల్గొనే భూభారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సదస్సుల ఇంచార్జ్ ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, ఎం పి డి ఓ రాజు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం: నిందితుడు జైలుకు తరలింపు

**కన్నయగూడెం ఏప్రిల్ 17 ( సాక్ష్యం న్యూస్)** హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని జైలుకు తరలించినట్లు కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. ఈ నెల 11న భౌతు రాజును దుర్గం మహేశ్ కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడి. అప్పటి నుంచి మహేశ్ పరారీలో ఉన్నట్లు చెప్పారు. గురువారం అతడిని పట్టుకొని జైలుకు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మండలంలో ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చరించారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు కడియం శ్రీహరి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లారఘునాథపల్లి మండలంలో లక్ష్మీతండ మరియు ఇబ్రహీంపూర్ లో గురువారం రోజున ఐకెపి సెంటర్, ఇబ్రహీంపూర్ లో మహిళా సంఘ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మాజీ ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు గారు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ,మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామల రైతులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,చైర్మన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ నాయకులు, ప్రజలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## "పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరసన"

వెంటనే పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన ప్రకటించాలి

– డా మోహనకృష్ణ భార్గవ



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** ఇటీవల వక్ఫ్ బోర్డ్ ప్రకటన తరువాత వెస్ట్ బెంగాల్ లో జరుగుతున్న పర్యవసానాలు, హిందువులపై జరుగుతున్న అమానుష దాడులను నిరసిస్తూ హిందూ సంస్థల కార్యకర్తలు నిరసన చేపట్టారు. జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ గురువారం రోజున సమావేశమై, పశ్చిమ బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలు, దాడులను వివరించి దేవాలయంలోనే నిరసన ప్రకటించారు. మమతా బెనర్జీ వైకరిని, బెంగాల్ ప్రభుత్వ వైఫల్యాలను, బంగ్లాదేశ్ నుండి అక్రమంగా చొరబడిన రోహింగ్యాలను హిందువులపై ఉసిగొలిపి దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగాల్ లో హిందువుల పరిస్థితి దయనీయంగా మారిందని, హిందువుల గృహాలపై, వ్యాపార సముదాయాలపై చొరబడి దాడులకు పాల్పడటం మాత్రమే కాకుండా భౌతిక దాడులకు, మానభంగాలకు, హత్యలకు పాల్పడుతూ విధ్వంసకరమైన వాతావరణంతో బెంగాల్ ని నెట్టివేసారని, హిందువులు బెంగాల్ ని వదిలి, ఆస్తులను వదిలి, కుటుంబాలు పారిపోయే దురదృష్టకర పరిస్థితితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రాన్ని ఆధీనంలోకి తీసుకుని, రాష్ట్రపతి పాలన ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంచు శ్రీకాంత్, గండి నాగరాజు, ఆకుల క్రాంతికుమార్, చిలువేరు హర్షవర్ధన్, సోమిరెడ్డి, కుందారపు బైరునాథ్, నాగరాజు రెడ్డి, మడికొండ వెంకటేష్, రమేష్ రెడ్డి, చిక్కుడు నగేష్, వివేక్ రెడ్డి తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

## సాయిమందిరంలో అన్నదానం





**కోదాడ ఏప్రిల్ 17 ( సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలోని షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా పూజలు, అన్నదానం నిర్వహించారు. ములక శివ సాయి రెడ్డి జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు ములక వెంకట్రామిరెడ్డి, నాగమణిలు హాజరై పూజలు చేశారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, ఇర్ల వెంకటరామిరెడ్డి సురేఖ తుమాటి కస్తూరమ్మ జీవి రాజు అంజలి పద్మ సుల్తాన్ బద్రి, శర్బయ్య రంగారావు సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 19న రన్ ఫర్

## జీసస్ ఆధ్యాత్మిక శాంతి ర్యాలీ



**కోదాడ ఏప్రిల్ 17 (సాక్ష్యం)** ఈ నెల 19న రంగా థియేటర్ చౌరస్తా నుండి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు కోదాడ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ, నియోజకవర్గ క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య అన్నారు. కోటయ్య జాన్ మోజస్ రాంబాబు రన్ ఫార్ జీసస్ గోడపత్రికను ఆవిష్కరించారు. కోదాడ కోర్ కమిటీ చైర్మన్ సిహెచ్ లూకా కుమార్ వైస్ చైర్మన్ జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ ఎం సుందర్ రావు నియోజకవర్గ సెక్రెటరీ రాజేష్ పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్ మండల అధ్యక్షులు శాంత వర్ధన్ పాల్గొన్నారు.

## కిట్స్‌లో ముగిసిన డేటా బేస్ మేనేజ్మెంట్ సిస్టమ్ సాఫ్ట్వేర్ పై శిక్షణ తరగతులు



**కోదాడ ఏప్రిల్ 17 (సాక్ష్యం)** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినులకు డీ బి ఏం స్ సాఫ్ట్వేర్ పై ముడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ట్రైనర్ గా వచ్చినటువంటి నరేందర్ ప్రోగ్రామింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులకు డేటా స్టోరేజ్, సేఫ్, ఎంట్రీ లాంటి విషయాలు క్లుప్తంగా గా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు , విభాగాధిపతి డాక్టర్ శివాజీ , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## హైకోర్టు న్యాయమూర్తి రాధారాణిని కలిసిన బార్ అసోసియేషన్ నూతన కమిటీ




**కోదాడ ఏప్రిల్ 17(సాక్ష్యం)** హైకోర్టులో సూర్యాపేట జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ రాధరాణి ని కోదాడ బార్ అసోసియేషన్ నూతన కమిటీ కలిసి కోదాడ కోర్టు సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మినారాయణ రెడ్డి మాట్లాడుతూ కోదాడ కోర్టు బిల్డింగ్ త్వరగా పూర్తి చేయాలని, కోదాడ కు అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు చేయాలని,ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను భర్తీ చేయాలని కోరారు. హైకోర్టు పీపీ నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకటరావు,దేవబత్తిని నాగార్జున రావు, రామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చలం, హుస్సేన్, బండి వీరభద్రరావు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

### పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ–చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీ–చర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటు–ంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటి–కై–నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టు–కుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. లేకపోతే, తమ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

### పాక్‌కు అల్టిమేటమ్ ఇచ్చిన భారత్

న్యూఢిల్లీ,ఏప్రిల్17(సాక్ష్యం): కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం గట్టిగా జవాబు ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కాశీ÷–మర్ భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్ తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. ముందుగా ఆక్రమిత కాశ్మీర్‌ను కాళీ చేయాలని డిమాండ్ చేసింది. విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుందని, కశ్మీర్ భారత భూభాగం, అంతర్భాగమని తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేమని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిస్తోంది. కఆక్రమిత కాశ్మీర్ నుంచి పాక్ వెళ్లిపోవడమే ఇప్పుడున్న ప్రధాన డిమాండ్ అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూఢిల్లీ గట్టిగా చురకలంటించింది. భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ ప్రాంతంలోని కొంత భూభాగం ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే ఉంది. దాన్ని ఖాళీ చేయాల్సిందేనని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ హితవు పలికారు. ప్రపంచ ఉగ్రవాద కేంద్రంగా పాకిస్థాన్ గడించిన ఖ్యాతి.. ఆ దేశం ఎంత ప్రయత్నించినా పోదు. ఉగ్రదాడులకు పాల్పడినవారిని ఆ దేశం ఇప్పటికీ కాపాడుతోంది. ముంబయి ఉగ్రదాడుల కుట్రదారు తహవ్వుర్ రాణా అప్పగింత ఆ విషయాన్ని పాక్‌కు గుర్తుచేస్తుందని అని జైస్వాల్ అన్నారు.

## వక్ఫ్ చట్టంలో తప్పులుంటే చెప్పండి


### వెంటనే రాజీనామా చేస్తానన్న జగదాంబికా పాల్

న్యూఢిల్లీ,ఏప్రిల్17(సాక్ష్యం): వక్ఫ్ (సవర) చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. కాగా.. సవరణలోని వివిధ అంశాలకు సంబంధించి పిటిషన్లలో అనేక ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అంశపై తాజాగా వక్ఫ్ చట్టంపై ప్రశ్నలు లేవనెత్తే వారి కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ జాయింట్ కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ స్పందించారు. ఈ చట్టంలో ఒక్క తప్పు తేలితే, తాను తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఆయన స్పష్టం చేశారు. జాతీయ మీడియా సంస్థతో జగదాంబికా పాల్ తన భావాలను పంచుకున్నారు. రాజకీయ పార్టీలు ఓటు– బ్యాంకు రాజకీయాల కోసం ఇలా చేస్తున్నాయి. ముస్లింలను సంతృప్తిపరిచే రాజకీయాలు సరికాదు. నేను ఎలాంటి రాజకీయాలతో ప్రేరణ పొందలేదు. పూర్తి నిష్పాక్షికతతో పనిచేస్తున్నాను. వక్ఫ్ సవరణ బిల్లుకు ముందు బీజేపీ 38 సమావేశాలు నిర్వహించింది, అన్ని ప్రశ్నలు నిరాధారమైనవి. కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లలో కొత్త బిల్లు ప్రకారం.. వక్ఫ్ బోర్డులో హిందువులను ఎలా చేరుస్తారనే ప్రశ్న బలంగా వినిపిస్తోంది. దీనికి సంబంధించిన ప్రశ్నలను సుప్రీంకోర్టు కూడా లేవనెత్తింది. ముస్లింలను హిందూ సంస్థలలోకి అనుమతిస్తారా? అని ప్రశ్నించింది. ఈ అంశంపై స్పందించిన జగదంబికా పాల్.. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరుల ఉనికిని ఇప్పటికే నిర్ణయించామని చెప్పారు. వక్ఫ్ బోర్డు ఒక చట్టపరమైన సంస్థ.. మతపరమైన సంస్థ కాదని జగదంబికా పాల్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం

### పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్ నిర్మిస్తాం
### ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమమెల్యలేఉ, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం



చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటు పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ హబ్ ఏర్పాటు– చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ–హబ్‌ను ఏర్పాటు– చేస్తామన్నారు. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ–జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

### డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 సాక్ష్యం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం కానున్నట్లు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



భూభారతి చట్టం 2025, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణవేణి,గణేష్ సంబంధిత అధికారులతో కలిసి మరిపెడ, కురవి మండలాల రైతు వేదికలలో సదస్సులను రాష్ట్ర గీతం పాడి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం–2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని, చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్ లు జరిగిన ఉదంతాలు తెలిపారు..ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం భూ భారతి అర్.ఓ.అర్ చట్టం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90 శాతం భూ సమస్యలు అని తెలిపారు. పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారు భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు . అందరి అభిప్రాయాలు సేకరించి, చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదని అన్నారు. సర్వే నెంబర్ లు మిస్ అవడం,తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని,ఇనాం భూములకు ఓ.అర్.సి.,38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగానే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.తహశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి. ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని




అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు రెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్,మ్యూటేశన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి చాలా మంచి వేదిక భూభారతి అని,భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా ,తప్పులు ఉన్నా, సెక్షన్ 4,సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు. గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి



మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ చట్టంలో లేని విధంగా భూ భారతి చట్టంలో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు. రైతులకు ఈ చట్టం ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా భూ భారతి చట్టం ను ప్రదర్శించి అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహామూర్తి, తహసిల్దార్లు సైదులు, సునీల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### తరుగు తీసిన కఠిన చర్యలు తీసుకుంటాం
### ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 సాక్ష్యం న్యూస్: వడ్లు కొనుగోలు కేంద్రాలలో రైతాంగం వద్ద నుంచి అరకిలో తరుగు తీసిన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్పు, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచెర్ల, బురహాన్ పురం, ఆనేపురం, బీచ్ రాజు పల్లి, అబ్బాయి పాలెం, మరిపెడ , గుండెపూడి గ్రామాలలో ఐకెపి వడ్లు కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. గత ప్రభుత్వ ఆయాంలో క్వింటాకు 8 కేజీల నుంచి 10 కేజీల వరకు తరుగు తీశారని, అలా కాకుండా అరకిలో తరుగు తీసినట్లైతే కఠినచర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర తో పాటు సన్న వడ్లకు 500 రూపాయలు వారం రోజుల్లో పడతాయన్నారు. ఏవో జారీ చేసిన కూపన్ల ప్రకారమే కాంటాలు ఒకవేళ లన్నారు.మై చర్ రానీ వడ్లకు కాంటాలు తర్వాత వేయాలన్నారు.మైచర్ వచ్చిన వడ్లకు త్వరగా కంటాలు వేయాలన్నారు. వాతావరణ



పరిస్థితులు సక్రమంగా లేనందువలన కాంటాలు వేసిన వ డ్లనులారీలలో తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, కేసముద్రం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, మచ్చ వెంకటరమనర్సయ్య, ముదిరెడ్డి నరేష్ రెడ్డి, తేజావత్ నెహ్రూ నాయక్, స్టేజి తండా గ్రామ అధ్యక్షుడు జాటోత్ బావ్ సింగ్, రాజేష్, ఏవో వీరా సింగ్, , మంచు అశోక్, గంధసిరి అంబరీష, గుండ గాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు మతి భ్రమించింది

- అందుకే చిల్లర మాటలు మాట్లాతున్నాడు
- నోరు అదుపులో పెట్టుకోకుంటే శాస్తి తప్పదు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

హైదరాబాద్,ఏప్రిల్17(సాక్ష్యం): ప్రజా ప్రభుత్వం పైన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ బీర అయిలయ్య విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని, కేటీఆర్ వెకిలి చేష్టలతో మాట్లాడుతున్నాడని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..లేకుంటే నాలుక కోస్తామని, అవినీతి డబ్బుతో పెట్టిన పింకీ మీడియా తో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నాడని మండిపడ్డారు. చిల్లర మల్లర రాజకీయాల్లో చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరగనివ్వరని, పేదలకు సన్నబియ్యం ఇస్తు పేదోడి బువ్వ పెడుతుంటే ఓర్వలేక ప్రభుత్వాన్ని పడగొడతామని నీచాతి నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి గురించి మరోసారి మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు రాళ్లతో కొడతారు..జాగ్రత్త అని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని, రియల్టర్లు, బ్రోకర్లు, భూ స్కాం లు చేసిన వారు చందాలు ఇస్తున్నరని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనమని చందాలు ఇస్తున్నారని మాట్లాడుతున్నాడని, మీ లాగా సంతలో పశువుల్లా మా ఎమ్మెల్యేలు అమ్ముడుపోరు.. ప్రజలు ఎన్నుకున్న నిఖార్సైన ఎమ్మెల్యేలు అని ఆయన వ్యాఖ్యానించారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడు పోవడానికి సిద్ధంగా లేరని, నీ నాయకత్వం నచ్చకనే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీకి వచ్చారన్నారు. ధరణితో భూములను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొనాలని కేటీఆర్ చూస్తున్నాడి ఆయన మండిపడ్డారు. కేటీఆర్..నీ అయ్య జేజమ్మ దిగివచ్చినా పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది...రాసి పెట్టుకో అని, అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టారు.. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిన సిగ్గు రాలేదన్నారు.

## పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో సమీక్షా సమావేశం

### నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే కడియం

జనగాం జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: హన్మకొండ కనకదుర్గ కాలనిలో ఎమ్మెల్యే గారి



నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారితోకలిసి పంచాయతీ రాజ్ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈజీఎస్, సీఆర్ఆర్, ఎంఆర్ఆర్, ఎస్సీపీ, ఎస్డీఎఫ్, ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా మంజూరు అయిన పనులన్నింటిని రానున్న రెండు నెలల కాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఈజీఎస్ ద్వారా మంజూరు అయిన సిసి రోడ్లు, డ్రైన్లను ఏప్రిల్ 30వరకు పూర్తి చేయాలని అన్నారు. సీఆర్ఆర్ ద్వారా మంజూరు అయిన 5రోడ్లను ఈ వర్కింగ్ సీజన్ లోనే పూర్తి చెయాలని తెలిపారు. ఎస్సీపీ నిధులను 5ప్యాకేజిలుగా విభజించి టెండర్లు పిలవాలని, మే 15వరకు పనులు ప్రారంభమై జూన్ 15వరకు పూర్తి కావాలని సూచించారు. ఎస్డీఎఫ్, ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరు అయిన పనులను వీలైనంత తొందరలో పూర్తి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో ఏ నిధుల ద్వారా ఎన్ని పనులు మంజూరు అయ్యాయి.వాటి విలువ ఎంత. అందులో ఎన్ని పనులు పూర్తి అయ్యాయి. ఇంకా పూర్తి కావాల్సినవి ఎన్ని. పూర్తి కాకపోవడానికి గల కారణాలు ఏంటి. అనే వివరాలను పూర్తి స్థాయి నివేదిక అందజేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనుల్లో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఎస్సీ, ఈఈ లు, డీఈలు, ఏఈలు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఈఈ, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

న్యూఢిల్లీ,ఏప్రిల్17(సాక్ష్యం): కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ–లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

# భూభారతితో ప్రతి రైతుకు భద్రత

- గతంలో ధరణిలో అనేక మోసాలు
- లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

నారాయణపేట,ఏప్రిల్17(సాక్ష్యం): ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పొంగులేటి అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం పెట్టు–కుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరుస్తామన్నారు పొంగులేటి శ్రీనివాస్. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.



రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాలో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెరువులు,కుంటలు, కాలువల పనులు ఎత్తేసిన కేంద్ర ప్రభుత్వం

- వర్కు లొకేషన్స్ తక్కువగా ఉండటం వలన అందరికీ పనులు లేవు
- అడిగిన వారందరికీ వెంటనే పనులను చూపించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్



**నారాయణఖేడ్ నియోజకవర్గం ఏప్రిల్ 17(సాక్ష్యం న్యూస్ )** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో అడిగినన్ని రోజులు పనులు ఇవ్వాలని, వర్క్ లొకేషన్ లు పెంచాలని, బకాయిలను ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిర్గాపూర్ మండలం సిర్గాపూర్,కడ్పల్ గ్రామాలు నారాయణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలను పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. చెరువులు కుంటలు కాలువలు లాంటి ఎక్కువ రోజులు పనులు వచ్చేటువంటి సైడ్ లను కేంద్ర ప్రభుత్వం తొలగించడం కూలీలకు పనులు కల్పించకపోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండలో పనిచేస్తున్నటువంటి కూలీల కష్టాన్ని దోచుకునేటువంటి వాళ్ళు ప్రభుత్వ అధికారులు ఉన్నారని ప్రభుత్వం చొరవచూపి ప్రతి వారం వారం కూలీ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలను ఏపీఓ, ఎంపీడీవోలు పర్యటించి కూలీల బాధక సాధకాలను తెలుసుకోవాలని అన్నారు. ప్రతి కూలీకి పనిముట్లను ఇచ్చి కొలతలు లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, లక్షల్లో దోచుకునే వారికి ఎలాంటి నాంస్ విధించకుండా కూలీలకే కొలతలు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. మంచినీళ్లు మెడికల్ కిట్లు టెంట్లు ఆర్ఎస్ ప్యాకెట్లు పని ప్రదేశంలో ఉంచాలని వేసవి వలన చేతులు బొబ్బలు వస్తున్నాయని సమ్మర్ అలవెన్స్ కచ్చితంగా కలిపి కూలీలకు కూలి ఇవ్వాలని అన్నారు. ధరలు పెరిగినప్పుడల్లా కూలీలకు కూలి పెంచాలని చట్టాలు చెబుతున్న ఎందుకు పెంచడం లేదని చట్టాలను ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటే తప్ప కూలీలకు న్యాయం జరగదని అన్నారు. కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి నల్లవల్లి రమేష్, కిష్టయ్య, విట్టల్, పండరి, యాదమ్మ, తుకారాం, విట్టల్, అంజమ్మ, లక్ష్మి, సంతోష, అంజయ్య, శంభు,రాధిక, మల్లవ్వ,సుజాత, సాయిలు, గ్రామాల కూలీలు తదితరులు పాల్గొన్నారు

## వీరభద్రం కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ పరామర్శ



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** మహబూబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ స్టేషన్ కు చెందిన సామల వీరభద్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిహా క్వింటా బియ్యాన్ని అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు వీరభద్రం తమ్ముడు సూరయ్య ,వీరభద్రం భార్య ఉపేంద్ర, కుమార్తెలు జమున,ఉమా,కళ్యాణి, మమత,సమత లను పరామర్శించారు. బాధిత కుటుంబానికి మా నుండి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి ఎవరి ఇంటిలోనైనా సరే విషాదం నెలకొన్న ,అట్టి విషయాన్ని తనకు తెలిపిన వెంటనే స్పందించి తను అందజేస్తున్న సహాయ సహకారాలు మృతుల కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని పలువురు గ్రామస్తులు చెప్పుకొచ్చారు. ఈకార్యక్రమంలోహాఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య, మాజీ వార్డు సభ్యురాలు వనపర్తి లలిత, రాజా నాయక్ , వెంకటమ్మ, సౌజన్య ,సంగీత , సదానందం ,మదన్ ,ధనమ్మ , ప్రవీణ్ ,మహేష్ ,మల్లేష్ , పుష్ప, ప్రతిభ ,నితిన్ , కృష్ణ ,రాము తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలి

- పాండిచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి

**హైదరాబాద్ ఏప్రిల్ 17( సాక్ష్యం న్యూస్ ) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణస్వామి అన్నారు. పాండిచ్చేరిలో వారి గృహంలో మాజీ సీఎం నారాయణస్వామి చేతుల మీదుగా ప్రపంచ పర్యావరణ సంస్థ పోస్టర్ ను ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ భద్ర , గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ రికగ్నేషన్ హై స్కూల్స్ కరస్పాండెన్స్ అసోసియేషన్ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ అద్వర్యంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణస్వామి మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న ఈ పోరాటాన్ని ప్రతి ఒక్కరు అభినందించాల్సిందేనన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులతో ప్రతిరోజు పాఠశాలలో జరుగుతున్న పర్యావరణ కార్యక్రమం నుంచి అడిగి తెలుసుకుని ఎంతో ఆనందం వ్యక్తపరిచారు. భవిష్యత్ లో తప్పకుండా పాండిచ్చేరిలో తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతినిత్యం కూడా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ కార్యక్రమాలు అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర మాట్లాడుతూ ఒక విజన్ ఉన్న గొప్ప నాయకుడు నారయణస్వామి మనదేశంలో ఉండడం మనందరికీ అదృష్టమన్నారు. వారు ఎంతో గొప్ప మేధావి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. పాండిచ్చేరిని దేశంలోనే అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్ది సుస్థిరమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శవంతమైన పాలన అందించిన నాయకుడని కొనియాడారు. భవిష్యత్తులో ప్రపంచ పర్యావరణ సంస్థ చేయబోయే కార్యక్రమాలకు పార్టీ తరపున వారి కార్యకర్తలు తరపున సంపూర్ణమైన మద్దతు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

నవాబుపేట గ్రామంలో ఐదు బాధిత

## కుటుంబాలకు ఆర్థిక సహాయంలు అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు!

- పులిమామిడి నవీన్ గుప్తా!





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివ్వంపేట మండలంలోని నవపేట్ గ్రామానికి చెందిన ఐదు బాధిత కుటుంబాలకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.ఐదు వేల చొప్పున మొత్తం రూ. ఇరవై అయిదు వేల ఆర్థిక సహాయం అందించినట్టు వారు తెలిపారు. దుర్ఘటనలో కాలు తీసివేయాల్సిన పరిస్థితి ఏర్పడిన దుగ్గూరు సత్యనారాయణను, ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన రఘుజి ప్రశాంత్ కుటుంబాన్ని, మరణించిన మాజీ సఫాయి కార్మికుడు మేకల పోచయ్య కుటుంబాన్ని, చెట్టుపై నుంచి పడిపోయి కాలు విరిగిన ఇమ్రాన్‌ను, గుండెపోటుతో మృతిచెందిన నరాల సహదేవ్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పిన నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు అక్బర్, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, మహమ్మద్ ఖాన్, వారాల గణేష్ , కళ్యాణ్, జహంగీర్, ప్రేమ్ కుమార్, షాదుల్, షబ్బీర్, మహమ్మద్, దుర్గేష్, అజ్జు, నవీన్ చారి, ప్రశాంత్, లోకేష్, నితిన్, కొమ్ము బాబు, శ్రీను, రాజేష్, అఖిల్, నవాజ్, కరీం, కాజా పాషా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయద్దు..





**సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 17)** మండలంలో రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం ఆయన మిన్ పూర్, యూసుఫ్ పేట శివార్ల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు.రైతులు సహకరించాలని సూచించారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

## వ్యభిచారం గుట్టు రట్టు చేసిన పోలీసులు

**నర్సంపేట ఏప్రిల్ 17 ( సాక్ష్యం న్యూస్) :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో పోలీసులు సెక్స్ రాకెట్ ను గురువారం గుట్టు రట్టు చేశారు. నర్సంపేట పట్టణ పరిధిలో మాదన్నపేట రోడ్డు లో టాస్క్ ఫోర్స్ , పోలీస్ ఆధ్వర్యంలో వ్యభిచార గృహం పై దాడి చేసి వ్యభిచారం గుట్టు రట్టు చేశారు. ఈ దాడిలో వ్యభిచార గృహ నిర్వాహకురాలు కిన్నెరపు ఉమతో సహ కొయ్యల రమేష్( బాంజిపేట) కొయ్యల నితిన్ (బాంజిపేట), కేసనపల్లి విక్రమ్ అను వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అలాగే 1000 కండోమ్ ప్యాకెట్స్ , హెచ్ఐవి కిట్స్ ఐదు సెల్ ఫోన్లు 2000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని నర్సంపేట పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు నర్సంపేట ఎస్ ఐ అరుణ్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడేళ్ల చిన్నారిపై లైంగిక దాడి

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన యువకుడు మూడేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. పాప ఏడవడంతో గమనించిన స్థానికులు రంజాన్‌ను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే ఉత్తరప్రదేశకు చెందిన రంజాన్ కూలీ పనుల కోసం గిర్మాజీపేటకు వచ్చి అద్దెకు ఉంటున్నాడు. అతడికి భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా పక్కనే ఉన్న మూడేళ్ల బాలికపై అతడి కన్ను పడింది. ఎవరూ లేని సమయంలో ఆ బాలికపై లైంగిదాడికి యత్నించారు. యువకుడు చేస్తున్న పనితో బాలిక భయందోళనకు గురై ఏడ్వడంతో స్థానికులు అక్కడకు చేరుకుని అతడిని పట్టుకొని చితకబాదారు. అనంతరం ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. నిందితుడిపై ఫోక్సో , అత్యాచారంతో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

### వొంటిపై బాపు కేసీఆర్ మళ్లీ నువ్వే రావాలయ్యా అని చిత్రపటం వేసుకొని విన్యూత ప్రచారం

**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :** జనగామ నియోజకవర్గం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పండుగ



బాబు ముదిరాజ్ మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని అప్పుడే మా ఆటో డ్రైవర్ ల జీవితాలు బాగుపడుతాయని ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభ సక్సెస్ కావాలని కోరుకుంటూ టిఆర్ఎస్ పార్టీ పైన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి పైన కేసీఆర్ గారిపైన అభిమానాన్ని వొంటిపై బాపు కేసీఆర్ చిత్ర పటం వేసుకొని విన్నూత్న ప్రచారం నిర్వహిస్తున్నాడు.

కాంగ్రెస్ పార్టీ ప్రకాశం

## జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

సమావేశంలో ప్రకటించిన జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

జిల్లా కార్యదర్శిగా పోలు మరియమ్మ ఎంపిక

వైయస్ షర్మిల రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నూతన కార్యవర్గం



**ప్రకాశంజిల్లా బ్యూరో ఇన్చార్జి సాక్ష్యం** ప్రకాశంజిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా గురువారం నాడు పత్రికా ప్రకటన ద్వారా వెల్లడి ంచడం జరిగింది. ఈ నేపథ్యంలో భాగంగానే ఆయన మాట్లా డుతూ.. ఆంధ్రప్రదేశ్ ఏఐసీసీ వైయస్ షర్మిలరెడ్డి స్వయంగా ఆమోదించిన నూతన జిల్లా కమిటీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా,జిల్లా ఉపాధ్యక్షులుగా మేడబలిమి. వెంకటేశ్వరరావు, షేక్ రసూల్, తాతా.శ్రీనివాసురావు,గోరంట్ల కోటేశ్వరరావు, పిల్లి వెంకటేశ్వరరెడ్డి,తుమ్మల సుబ్బారావు, వేణు.కాకర్లపూడి, ఎం.సంజీవరెడ్డి, పసుమర్తి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పాలపర్తి విజేష్ రాజ్ (సంస్థాగత), పిల్లి భాస్కర్ రెడ్డి, షేక్ సుభాని, ఇరిగినేని వెంకట నరసయ్య,సొంటి.శ్రీనివాసరెడ్డి, ఎన్ ప్రసాద్, పయనం మధు, పగడాల వెంకటకుమారి, పి.పాలంకరెడ్డి, ఎం.జాకబ్, షేక్ అబ్దుల్ రవూఫ్, వి.మోషే, కాటం.వెంకటరవణారెడ్డి, ప్రకాశంజిల్లా కార్యదర్శులుగా పోలు మరియమ్మ. షేక్ బాషా,కొప్పుల.సాయి లను ఎంపిక చేయడం జరిగింది.

## రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాధరణతో బీజేపీకి భయం

- వరంగల్ ఎంపీ డా కడియం కావ్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాధరణ చూసి బీజేపీకి భయం మొదలైందని అందుకే రాజకీయ కక్షతోనే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతల పేర్లు నమోదు చేశారని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో దాఖలు చేసిన చార్జిషీట్లో సోనియా, రాహుల్ గాంధీల పేర్లను చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని వరంగల్ ఎంపి డా.కడియం కావ్య ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేక రాజకీయ కక్షతోనే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లు చార్జిషీట్‌లో పేర్కొనడాన్ని ఖండిస్తూ , కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పై బీజేపీ ప్రభుత్వం కక్షహొపూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూహొధర్నా నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది.సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే"హొ అని అన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు.. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు.రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారుఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏం.పి. కావ్య , పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు , ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు , జక్కుల రవీందర్ యాదవ్ , సయ్యద్ విజయశ్రీ రజాలి , మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, పులి రాజు, బంక సరళ,హొడాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం,హొ అంబేద్కర్ రాజు, గుంటి స్వప్న, రహీమున్నిస్సా బేగం, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, పల్లె రాహుల్ రెడ్డి,హొలువాల కార్తిక్ , తోట పవన్ , పల్లకొండ సతీష్ , మహమ్మద్ ఖుర్షీద్ , కొంటె సుకన్య , మాదిశెట్టి సతీష్ , లహరి, గాండ్ల స్రవంతి, లహరి, బైరబోయిన రమేష్ , నేహాల్ , ఇప్ప శ్రీకాంత్ , ఎస్. కుమార్ యాదవ్ , ఓరుగంటి పూర్ణ శ్రీదర్ యాదవ్ , హరిసింగ్ , తడక సుమన్ , మధు,హొహొసంగీత్ , దొంగల కుమారస్వామి, సిరిల్ లారెన్స్ , ఝాన్సి,హొ తదితరులు పాల్గొన్నారు.

దొంతి గ్రామంలో బాధిత కుటుంబాలకు

## ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివ్వంపేట మండలంలోని దొంతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుద్ధుల బిక్షపతి తండ్రి చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ వార్త తెలుసుకొని, ప్రముఖ సంఘసేవకులు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తన సొంత నిధుల నుంచి రూ.పది వేల రూపాలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన బుద్ధుల రాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ ఘటనలో కూడా పబ్బ మహేష్ గుప్త మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కోదాస్ సత్యనారాయణ, మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్, మల్లుపల్లి మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్, ఎండీ లాయక్, పిట్ల సత్యనారాయణ, కుమ్మరి కృష్ణ, గంగం నరేందర్, వంజరి, రాహుల్, చాకలి దశరథ, మేస్త్రి వెంకటేష్, కంచుగారి శ్యామ్, కోదాస్ నర్సింలు, పిట్ల నవీన్, కత్తి గిరిబాబు, షేక్ సాబీర్, కుమార్, పాలాట సురేష్, మంగలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులపల్లి ప్రాథమిక పాఠశాల కరపత్రం విడుదల

- మండల విద్యాధికారి సదాశివపేట ఎన్ శంకర్



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సులో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి టిజిఐఐసి చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి చేతుల మీదుగా సదాశివపేట మండలంలో గల నాగులపల్లి ప్రాథమిక పాఠశాల యొక్క కరపత్రాన్ని విడుదల చేశారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మరియు భూభారతి జిల్లా నోడల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో సరస్వతి, ఎంపీడీవో లక్ష్మి ,సిడిసి చైర్మన్ రాంరెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ పూర్ణ కృష్ణ, ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ, ప్రవీణ్ కుమార్, నాగులపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## దొడ్డిదారిన దోచుకుంటున్న కూటమి సర్కార్

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ విమర్శ

అమరావతి,ఏప్రిల్17(సాక్ష్యం): చంద్రబాబు హయాంలో వెలుగులు అనేవే ఉండవని.. ఆయన పేరు వినగానే గుర్రాలతో తొక్కించటం, తుపాకులతో కాల్చడం వంటివి గుర్తొస్తాయంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఈ పది నెలల్లోనే ట్రూఅప్ ఛార్జీల పేరుతో జనాన్ని పీడిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం దొడ్డిదారిన దోచుకుంటుందని ధ్వజమెత్తారు. సర్దుబాటు– ఛార్జీలు, టైం ఆఫ్ ది డే పేరుతో కొత్తరకం దోపిడీ మొదలు పెట్టారు. ప్రతి యూనిట్‌కి రూ.40 పైసలు చొప్పున పెంచి దోచుకుంటు–న్నారు. రూ. 4 వేల కోట్లు– ఈ కొత్త రూపంలో వసూలు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో ప్రజల మీద భారం లేకుండా చేశారు. చంద్రబాబు వచ్చాక వీర బాదుడు బాదుతున్నారు. కరెంటు– వాడుకునేది తక్కువ, బిల్లుల మోత ఎక్కువగా ఉంది. అదనపు ఛార్జీలపై వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని అరుణ్‌కుమార్ పేర్కొన్నారు.

## మేయర్ అవిశ్వాస తీర్మానం పారదర్శకంగా సాగాలి

కలెక్టర్‌ను కలిసి విన్నవించిన గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం,ఏప్రిల్17(సాక్ష్యం): జీవీఎంసీ మేయర్‌పై అవిశ్వాసం తీర్మానంపై జరిగే ఓటింగ్‌లో పారదర్శకత పాటించాలని వైఎస్సార్‌సీపీ బృందం కలెక్టర్‌ను కోరింది. కూటమి ప్రలోభాలతో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ప్రయత్నం చేస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. జీవీఎంసీ పరిసరాల్లోకి కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో తప్ప ఇతరులకు అనుమతి ఇవ్వొద్దని కలెక్టర్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. జీవీఎంసీ మేయర్‌పై అవిశ్వాసం ఇచ్చిన నేపథ్యంలో అనేక అనుమానాలు ఉన్నాయని.. సీసీ కెమెరాలు ఏర్పాటు– చేయాలన్నారు. ఓటింగ్ జరిగే సమయంలో మీడియాను అనుమతించాలని కలెక్టర్‌ను కోరారు.. ఓటింగ్ రోజు సభ్యులను తప్ప మిగతా వారిని అనుమతించకూడదు. అవిశ్వాసం తీర్మానం వీగిపోడానికి కావాల్సిన బలం మాకు ఉందని ఆయన చెప్పారు.

## ఆదినారాయణపై ఫిర్యాదు

కడప,ఏప్రిల్17(సాక్ష్యం): జమ్మలమడుగులో పారిశ్రామికవేత్తలపై కూటమి నేతల అరాచకం మరింత పెరిగిందని, స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరుల దాదాగిరితారాస్తాయికి చేరిందని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదినారాయణరెడ్డి అరాచకంపై జిల్లా కలెక్టర్‌కు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. వివరాల ప్రకారం.. జమ్మలమడుగులో అన్ని కాంట్రాక్టులు తమకే కావాలంటూ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీకి కూటమి నేతలు అల్టిమేటం జారీ చేశారు. ఈ మేరకు స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరుల దాదాగిరి చేస్తున్నారు. ఫ్యాక్టరీకి సంబంధించిన ప్రతీ ఒక్క కాంట్రాక్టు తమకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో, ఇప్పటికే కాంట్రాక్టు నిర్వహిస్తున్న వారిని బయటకు పంపలేమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఎమ్మెల్యే ఒత్తిడితో కొన్ని కాంట్రాక్టులు ఇచ్చినా ఆదినారాయణరెడ్డి వర్గం శాంతించలేదు. ఫ్యాక్టరీ ముడిసరుకు, సిమెంట్ ట్రాన్స్‌పోర్టు వాహనాలను అడ్డుకున్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

దాల్మియా సిమెంట్ ఆస్తులను అటాచ్ చేసిన ఇడి

అమరావతి,ఏప్రిల్17(సాక్ష్యం): జగన్ అక్రమాస్తుల కేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్‌ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు– హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు– అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

## మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని

అమరావతి,ఏప్రిల్17(సాక్ష్యం): రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ–ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు– చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

## యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

**తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన**

అమరావతి,ఏప్రిల్17(సాక్ష్యం): దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు.
ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు– దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటు–న్నట్లు– సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీ–జీ భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టు–బడులు వచ్చాయి.

# గోశాల వ్యవహారంతో ఉద్రిక్తత

**భూమనకు సవాల్ విసిరిన టిడిపి**

**మందీమార్బలం లేకుండా వెళ్లాలని భూమనకు సూచన**

**భారీగా కార్యకర్తలతో రాకుండా అడ్డుకున్న పోలీసులు**

**తోక ముడిచాంటూ భూమన ఎదురుదాడి**

తిరుపతి,ఏప్రిల్17 : టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని అన్నారు. తాను ఒక్కడినే రావడానికి సిద్ధమని.. టీడీపీ నేతలు వెళ్లిపోయాక అనుమతిస్తే ఏం ఉపయోగమని అన్నారు. పోలీసుల బలగాలతో నిర్బంధించడం దారుణమన్నారు. కాగా అంతకుముందు పద్మావతి పురంలో భూమన కరుణాకరరెడ్డి



నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు భారీగా మోహరించారు. గోశాలకు వెళ్లేందుకు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సిద్ధమయ్యారు. దీంతోవైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపై పడుకుని పోలీసులు తీరుపై నిరసన తెలిపారు.గోశాలల్లో మూగ జీవాల మృతిపై రాజకీయ రగడ జరుగుతోంది. వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలకు గుంపులుగా రావద్దని వైసీపీ నేతలకు తిరుపతి పోలీసుల సూచించారు. గోశాలలో గోవుల మృతికి సంబంధించి కూటమి ప్రజా ప్రతినిధులు.. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సవాళ్లపై పోలీసు శాఖ గురువారం ఈ ప్రకటన విడుదల చేసింది. కార్యకర్తలతో కాకుండా గన్ మెన్‌లతో గోశాలను సందర్శించి, మీడియాతో మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వెళ్లిపోవాలని భూమన కరుణాకరరెడ్డికి పోలీసులు సూచించారు. శాంతి ర్యాలీ పేరుతో వందలాది కార్యకర్తలతో కాకుండా గన్ మెన్ లతో గోశాలను సందర్శించి మీడియాతో మాట్లాడవచ్చని కూటమి ఎమ్మెల్యేలు, నాయకులను పోలీసులు కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే అర్ధరాత్రి నుంచే తనను, తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని మాజీ ఛైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. యాభై మందికి పైగా పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టారని, తిరుపతి ఎస్వీ గోశాలలోని నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎస్పీతో కూడా ప్రభుత్వం అబద్ధం చెప్పించిందని భూమన పేర్కొన్నారు. తమని గోశాల వద్దకు పంపలేదని, అందుకే రోడ్డుపై బైఠాయించామని భూమన చెప్పారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, భూమన పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గోశాల రావాలని సవాల్ విసిరిన వెంటనే నేను సిద్ధం అంటూ చాలెంజ్ స్వీకరించాను. నాతో సహా మా నేతలందరినీ హౌస్ అరెస్టు చేశారు. యాభై మందికి పైగా పోలీసులు నా ఇంటిని చుట్టుముట్టారు. నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారు. మమ్మల్ని వెళ్ళకుండా అడుగుఅడుగునా అడ్డుకున్నారు. నాకు ఫోన్ చేసి గోశాలకు రావాలని ఎమ్మెల్యేలు కోరారు, వస్తానని వారికీ చెప్పాను. నాకు సవాల్ విసిరిన పల్లా శ్రీనివాస్ రాకుండా తోకముడిచారని అన్నారు.గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీ మోహన్, ఆరణి శ్రీనివాసులతో పాటు బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి తదితరులు వెళ్లారు. అక్కడి నుంచే భూమన కరుణాకర్ రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని, క్షేత్రస్థాయికి రావాలని కోరారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని భూమనను కోరారు. గోశాలకు వస్తానని భూమన వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో గోశాల వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

## ముందే వస్తానని.. డుమ్మా కొట్టిన విజయసాయి

సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం

మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపి

విజయవాడ,ఏప్రిల్17(సాక్ష్యం): వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు– సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీ–సులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు డుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్‌ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటు–ంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి నోటీ–సులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్



రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీ–సులు ఇచ్చారు. గతంలో కాకినాడ పోర్ట్ వ్యవహారానికి సంబంధించి సీఐడీ విచారణకు హాజరైన సమయంలో మొత్తం మద్యం కుంభకోణంపై మీడియా అడిగిన ప్రశ్నకు సాయిరెడ్డి సంచలనంగా వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, దానికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు తాను అందిస్తానని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డికి నోటీ–సులు ఇచ్చిన సిట్ అధికారులు.. విచారణకు వచ్చి తన వద్ద ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని కారణాల వల్ల ముందు రోజే వస్తారని సమాచారం పంపారు మాజీ ఎంపీ. దీంతో ఈరోజు ఉదయమే విజయవాడ సీపీ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయంలో సిట్ బృందం చేరుకుంది. సీపీ కార్యాలయం బయట కూడా భారీ భద్రతను ఏర్పాటు– చేశారు. అయితే మధ్యాహ్నం 12 అయినప్పటికీ సాయిరెడ్డి విచారణకు రాలేదు. కొన్ని కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, మళ్లీ ఎప్పుడు వచ్చేది సమాచారం అందిస్తానని సిట్ అధికారులకు కబురు పంపారు. విజయసాయిరెడ్డి వ్యవహారంతో సిట్ అధికారులు అవా–క్తై–÷–కన పరిస్థితి. ముందు రోజే వస్తానని స్వయంగా సమాచారం ఇచ్చి.. మధ్యాహ్నం వరకు కూడా ఎదురు చూసేలా చేసి మరి ఇప్పుడు మళ్లీ రాలేకపోతున్నట్లు– సమాచారం పంపడంపై పోలీసులు ఆరా తీస్తున్న పరిస్థితి

## గ్లోబల్ యంగ్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ జాబితాలో ప్రకటన తనకు దక్కిన అరుదైన అవకాశమన్న రామ్మోహన్

న్యూఢిల్లీ,ఏప్రిల్17(సాక్ష్యం): వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో తెదేపా ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వ ప్రతిభ కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. ఇందులో ఎపి నుంచి రామ్మోమన్ నాయుడు ఎంపికయ్యారు.
దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ' యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ నాయుడు.. 2024 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి.. దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు దేశానికి, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. రామ్మోహన్ యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడం ఏపీకి, భారత్‌కు గర్వకారణమని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## ఎస్వీ గోశాలపై బురదజల్లే యత్నం

భూమన తీరుపై మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యేలు

తిరుపతి,ఏప్రిల్17(సాక్ష్యం): ఎస్వీ గోశాలపై వైకాపా నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు– ఉన్నాయని కూటమి నేతలు విమర్శించారు. వైకాపా హయాంలో తితిదేలో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో కూటమి ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, తితిదే సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. గోశాలకు వెళ్తామని వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. మరోవైపు కూటమి నేతలు పరస్పరం సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని భారీ సంఖ్యలో కార్యకర్తలు లేకుండా కేవలం గన్‌మెన్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే వెళ్లాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో కూటమి నేతలు అక్కడికి వెళ్లారు. మరోవైపు భూమన కరుణాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలతో బయల్దేరడంతో ఇంటివద్దే ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులతో పాటు– తితిదే సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు.అనంతరం అక్కడి నుంచే భూమన కరుణాకర్‌రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని.. క్షేత్రస్థాయికి రావాలని కోరారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్ భూమనకు ఫోన్ చేశారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని ఆయన్ను కోరారు.

## లిక్కర్ కేసు విచారణలో మిథున్ రెడ్డికి ఊరట

లాయర్‌ను అనుమతించాలన్న వినతికి హైకోర్టు ఓకే

అమరావతి,ఏప్రిల్17(సాక్ష్యం): లిక్కర్ స్కాంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది ఇదే కేసులో శుక్రవారం విచారణకు హాజరు కావాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే.. కానీ, ఒకరోజు ముందుగానే సిట్ విచారణకు వస్తానని విజయసాయిరెడ్డి సమాచారం ఇవ్వడం.. సిట్ అంగీకరించడం జరిగిపోయాయి.. అయితే విజయసాయి గురువారం సిట్ విచారణకు దుమ్మా కొట్టారు. మరోవైపు, ఏపీ హైకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డికి స్వల్ప ఊరట దక్కింది.. ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. లిక్కర్ స్కాంలో సిట్ విచారణకు న్యాయవాదిని అనుమతించింది.. అయితే, విచారణ సమయంలో స్టేట్‌మెంట్ రికార్డు చేయటంలో జోక్యం చేసుకోవద్దని ఆదేశాలు ఇచ్చింది హైకోర్టు.. స్టేట్‌మెంట్ ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి లాయర్ కోరగా.. విజిబుల్ సీసీ కెమెరాలు ఉన్న చోట విచారణ జరపాలని న్యాయస్థానం ఆదేశించింది.. కాగా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని కూటమి నేతల ఫిర్యాదుతో విచారణ మొదలు కావటం.. ఓ సిట్ ను విచారణకు నియమించటం.. గత పదినెలలుగా విచారణ సాగుతూనే ఉన్న విషయం విదితమే.. అయితే, కూటమి ప్రభుత్వానికి ఊహించని విధంగా మాజీ వైసీపీ కీలక నేత సాయిరెడ్డి మద్యం కేసులో కర్త, కర్మ, క్రియ మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ చేసిన లీక్స్ ఏపీ పాలిటిక్స్ లో ప్రకంపనలు సృష్టించాయి.. అంతేకాదు, మద్యం కేసులో విచారణకు వస్తే తనకు తెలిసిన సమాచారం మొత్తం సిట్ అధికారులకు ఇస్తానని గతంలోనే సాయిరెడ్డి ప్రకటించారు.

# తిరుమల పవిత్రతకు అపచారం చేసిన వైకాపా

ఆనాటి ఘటనలు మరువక ముందే గోశాల వ్యవహారం.. వైకాపా నేతల తీరుపై మండిపడ్డ ఆనం

నెల్లూరు,ఏప్రిల్17(సాక్ష్యం): తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేసేందుకు వైకాపా నాయకులు కంకణం కట్టుకున్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. గతంలో చేసిన పాపం ఇంకా వారిని వెన్నాడుతోంటే..గోశాల వ్యవహారంతో తప్పిదం కప్పిపుచ్చుకోవాలన్న నాటకాలకు తెరతీసారని మండిపడ్డారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆనం.. వైకాపా నాయకుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. తితిదే పాలకవర్గాన్ని అవమానిస్తూ దూషించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు ఇవ్వడం మానేసి బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. తిరుమల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తిరుమల బ్రహ్మోత్సవాల సమయంలో ఒక రకంగా.. ముక్కోటి ఏకాదశి సమయంలో మరో విధంగా, ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామివారి కల్యాణం సందర్భంగా.. ఇలా ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని లేవనెత్తి అనవసర విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు గోశాలపై పడ్డారు. ఇదంతా చూస్తుంటే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై నిందలు మోపడమే పనిగా పెట్టు–కున్నారని అర్థమవుతోంది. బుధవారం సీపీఐ జాతీయ నాయకులు నారాయణ గోశాలకు వెళ్లారు. అక్కడ ఎలాంటి సమస్యలు లేవు, అంతా సజావుగా ఉందని చెప్పారు. వైకాపా నాయకులు మాత్రం సవాళ్లు చేస్తున్నారు.గోశాలలో కొన్నిసార్లు గోశాలలో సహజ మరణాలుంటాయి. వాటిని కూడా పాలకమండలి, రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి తితిదే ఛైర్మన్‌గా చేశారు. తితిదేను దోచేశారు. ఆలయం నిధులను సీసీ రోడ్ల పేరుతో దోచేశారు. దేవస్థానాన్ని అడ్డుగా పెట్టు–కొని రూ. వందల కోట్లు– దోచేశారు. కూటమి ప్రభుత్వాన్ని తప్పుపట్టే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారు. లేదంటే సవాళ్లు విసురుతున్నారు. కరుణాకర్ రెడ్డికి విజ్ఞత లేదు. మీ పునాదులు కదిలిపోయాయి. మీగురించి ఆలోచించే వారు లేరు. ఆచారాలు, తితిదే విధానాల పట్ల తప్పుడు ఆలోచనలు మంచిది కాదు' అని ఆనం హెచ్చరించారు.





# అక్షయ తృతీయ ప్రత్యేకత ఏమిటి?

అక్షయ తృతీయ ఆడవాళ్ళకు మహా ఇష్టమైన పండుగ. ఇది సంపదలకు గుర్తుగా చెప్పే రోజు. పసిడి రాశుల పర్వదినం. ఈరోజు బంగారం కొంటే మంచిదనే నమ్మకంతో ఎవరికి వారు తమ తాహతు కొద్దీ కొంటారు. కొనగలిగిన వారు పెద్ద పెద్ద ఆభరణాలు, రాశులకొద్దీ గోల్డు కొంటే, అంత శక్తి లేనివారు ఒక గ్రాము బంగారం అయినా కొని సంతృప్తి చెందుతున్నారు.

అక్షయ తృతీయ అంటే అర్థం తెలుసా? అక్షయం అంటే క్షయం కానిది. అంటే క్షీణించకుండా శాశ్వతంగా ఉండేదన్నమాట. అందుకే బంగారం, స్థలాలు, పొలాలు లాంటి విలువైన వాటిని అక్షయ తృతీయ నాడు కొనుగోలు చేస్తారు. సామాన్యంగా పసిడి ఎప్పుడు కొన్నా మంచిదే. అది అలంకారానికి ఉపయోగపడటమే కాదు, అవసరమైన సమయాల్లో అక్కరకు వస్తుంది. అమ్ముకోవాలనే ఉద్దేశం కొనేటప్పుడు లేకున్నా ఒకవేళ అత్యవసరమైతే కనుక అందుక్కూడా పనికొస్తుంది. అక్షయ తృతీయ రోజు కనుక బంగారం కొంటే, మంచిదని, అదృష్టం కలసివస్తుందని నమ్ముతారు. ఈరోజు పరస్పరం కానుకలు ఇచ్చిపుచ్చుకుంటారు. అక్షయ తృతీయ పర్వదినం కోసం వ్యాపారులు ప్రత్యేక నగలు తయారుచేస్తారు. ముఖ్యంగా లక్ష్మీదేవి రూపాన్ని చిత్రించిన నాణాలు, రత్నాలు పొదిగిన నగలు ఈరోజు విశేషంగా కొంటారు.

అక్షయ తృతీయ నాడు కులం, వర్గంతో సంబంధం లేకుండా హిందువులు, జైనులు లక్ష్మీపూజ చేస్తారు. హిందువులు, జైనులు విశేషంగా జరుపుకునే అక్షయ తృతీయను 'అఖ తీజ్' అని కూడా అంటారు. గురువులకు దక్షిణ ఇస్తారు. పేదలకు దానధర్మాలు చేస్తారు.

వైశాఖమాసం, శుక్లపక్షం మూడవ రోజు అక్షయ తృతీయ. బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నా సరే, పట్టించుకోకుండా కొంటారు. వ్యాపారులు లక్ష్మీపూజను మరింత ఘనంగా చేస్తారు. కొత్త పద్దు పుస్తకాలు తెరుస్తారు. సిరిసంపదలు తెచ్చిపెట్టే లక్ష్మీదేవిని పూజిస్తారు. సంవత్సరం పొడుగునా ధనధాన్యాలు పుష్కలంగా రావాలని కోరుకుంటారు.

మహాలక్ష్మి దేవాలయానికి వెళ్ళి,నాలుగు దిక్కులకు నాలుగు నాణాలను విసిరేస్తారు. ఇలా చేయడం వల్ల సంపదలు రావడానికి ద్వారాలు తెరుచుకుంటాయని నమ్ముతారు. ఈ ప్రత్యేక దినాన కొందరు గజ పూజ చేస్తారు. అలాగే అవకాశం ఉన్నవారు లక్ష్మీ కుబేర హోమం నిర్వహిస్తారు. కుబేరుడు దేవుళ్ళ కోశాధికారి కదా. మహా ధనవంతుడు అయిన కుబేరుడు కూడా అక్షయ తృతీయ నాడు లక్ష్మీదేవిని పూజిస్తాడు.





పురాణాల్లో అక్షయ తృతీయ గురించి ఏం చెప్పారో ఒకసారి చూద్దాం. వేద వ్యాసుడు అక్షయ తృతీయనాడే మహాభారతం ఆరంభించాడు. వ్యాసుడు చెబుతుంటే, వినాయకుడు రాశాడు. విష్ణుమూర్తి ఆరవ అవతారమైన పరశు రాముడు జన్మించింది కూడా అక్షయ తృతీయనాడే.

త్రేతాయుగం అక్షయ తృతీయ నాడే ప్రారంభం అయింది. అక్షయ తృతీయ నాడు చాలామంది విష్ణుమూర్తిని ప్రార్థించి, ఉపవాసం ఉంటారు. దానధర్మాలు చేస్తారు. బియ్యం, ఉప్పు, నెయ్యి, పంచదార, కూరగాయలు, పసుపు, పండ్లు, బట్టలు, వస్తువులు – ఇలా ఎవరికి తోచినవి వారు దానం చేస్తారు.

అయోధ్య రాజు తీర్థంకర రిషభదేవ సర్వ సంపదలూ త్యజించి, జైన సన్యాసిగా జీవించదలచాడు. జైన స్వాములు సర్వసంగపరిత్యాగులు. ఆఖరికి తమ ఆహారాన్ని కూడా తాము వండుకోరు. ఆకలేసినా, దాహమేసినా యాచనకు వెళ్తారు. ఒకరోజు రిషభదేవునికి ఆకలి వేసి యాచనకు వెళ్లాడు. అయితే తమ రాజు అడుగుతున్నది ఆహారం అని ఎవ్వరికీ అర్థం కాలేదు. మహారాజు తమను అభ్యర్థిస్తున్నాడు అంటే ధనమే అనుకున్నారు. ఇక అయోధ్య ప్రజలు రాజుగారికి బంగారం, నగలు, వజ్రవైఢూర్యాలు, ఏనుగులు, గుర్రాలు, ఖరీదైన దుస్తులు లాంటివెన్నో ఇచ్చారు. ఒక్క ఆహారం తప్ప అన్నీ ఇచ్చారు. పాపం, రిషభదేవుడు! ఇక ఆయన, కడుపు కాలిపోతోంది అని చెప్పలేక, ఆకలితో అలమటిస్తూ అలా ఉండిపోయాడు. ఒక సంవత్సరం అలాగే ఉండిపోయాడు. చివరికి ఆయన మనవడు శ్రేయాంశ కుమారుడు తాతగారి ఆకలిని గ్రహించి చెరుకురసం ఇచ్చాడు. సరిగ్గా ఆరోజు అక్షయ తృతీయ. అప్పటినుంచి జైనులకు అక్షయ తృతీయ పవిత్రదినం అయింది. ఉపవాసం ఉంటారు. పరస్పరం కానుకలు ఇచ్చుకుంటారు.

పూరీ రథయాత్రకు అవసరమైన రథాలను తయారుచేయడం కోసం ఒరిస్సా రైతులు అక్షయ తృతీయ నాడు మట్టిని తవ్వుతారు. చాలామంది అక్షయ తృతీయ నాడు ఉపవాసం ఉండి, వసుదేవుని ప్రార్థిస్తారు. ఈ పవిత్ర దినాన గంగానదిలో స్నానం చేస్తే పుణ్యం వస్తుంది. ఎదైనా వ్యాపారం ప్రారంభించడానికి అక్షయ తృతీయ చాలా మంచిది.

అక్షయ తృతీయ రోజున లక్ష్మీదేవికి భక్తిగా నమస్కరించుకుంటే ఏడాది పొడుగునా సిరిసంపదలతో తులతూగుతామని, తిరిగి రావనుకున్న అప్పులు ఏమైనా ఉంటే వసూలు అవుతాయని, మనం తీర్చాల్సిన బాకీలు ఉంటే ఇబ్బంది లేకుండా తీర్చగల్గుతామని పెద్దలు చెప్తారు.



# అక్షయ తృతీయ

ఒక దేశం యొక్క సంపదను "బంగారం"తోనే అంచనా వేస్తా,. ఒక అమ్మాయి అందాన్ని "బంగారుబొమ్మే"లాగ వుంది అని పోల్చుతాం.

మా అబ్బాయికేవండీ "బంగారం" అని గొప్పగా చెప్పుకుంటాం.

మా అల్లుడిది అమెరికాలో "బంగారం" లాంటి ఉదోగం అని దర్పంగా చాతుకుంటాం.

కొత్త పెళ్ళికూతురు "మా ఆయన బంగారం" అనుకుని మురిసిపోతుంది.

ఆదినారాయణుని అలంకరణలో "బంగారం"దే ప్రథమస్థానం.

అందాన్ని సింగారించాలంటే "బంగారం" తప్పనిసరి.

అందుకే ఆడవారికి "బంగారం" అంటే అంత ఇష్టం.

ఎందుకు "బంగారానికి" ఇంట ప్రత్యేకత, ప్రాధాన్యత? అంటే, కారణం ఉంది.

సూర్యగోలంలో ఉండే ప్రధాన లోహం "బంగారం" దీనికి ఆధారం మన పురాణాలే. ఆ "బంగారం" ఈ భూలోకమో తొలిసారిగా గండకీ నదిలోని సాలగ్రామాల గర్భం నుంచి "వైశాఖ శుద్ధ తదియ" నాడు ఉద్భవించింది. సాలగ్రామాల గర్భం నుంచి నిరంతరం అక్షయంగా బంగారం ఉద్భావిస్తూనే ఉంటుందని గండకీ నది చరిత్ర, సాలగ్రామాల చరిత్ర పరిశీలిస్తే అర్థమౌతుంది. అందుకే, "వైశాఖ శుద్ధ తదియ"ను "బంగారులోహ" జన్మదినంగా భావించి "అక్షయ తృతీయ"గా పండుగ చేసుకోవడం మన సాంప్రదాయమైంది.

"బంగారం" ఒక లోహమే కదా! దానికి జన్మదినం పండుగేమిటి? అనే సందేహం ఎవరికైనా కలుగుతుంది. దీనికి సమాధానం ఉంది.

"బంగారం" సాధారణ లోహం కాదు. దేవలోహం.

"బంగారానికి" "హిరణ్మయ" అని మరో పేరుంది.

"హిరణ్యగర్భో భూగర్భో మాధవో మధుసూదనః" అని విష్ణుసహస్రనామం చెప్తుంది.

"విష్ణువు" హిరణ్యగర్భుడు.

"గర్భమునందు బంగారం కలవాడు" అని అర్థం.

విష్ణువుకు ప్రతిరూపమే "సాలగ్రామం"

సాలగ్రామ గర్భం నుంచి పుట్టినదే "బంగారం"

"బంగారం' 'విష్ణువుకు ప్రతిరూపం.

అందుకే "బంగారం" పూజనీయమైంది.

దాని జన్మదినమే మనందరకు "అక్షయతృతీయ" పండుగదినమైంది.

సింహాచలాదీశుడైన "శ్రీవరాహలక్ష్మీనరసింహస్వామి" ఈ "అక్షయతృతీయ" నాడు తప్ప మిగిలిన సంవత్సరమంతా చందనాచ్ఛాదిత రూపంలోనే మ్,మనకు దర్శనం ఇస్తాడు. వైశాఖ శుద్ధ తదియ %ళి%అక్షయతదియ%రి%నాడు చందనాన్ని ఒలిచి స్వామికి మరల అలంకరిస్తారు. దానినే ఒలుపు ఉత్సవం అంటారు. ఈ అక్షయతదియ నాడు మాత్రమే స్వామి నిజరూపదర్శనం భక్తులకు లభిస్తుంది. దీనికి కరణం ఉంది. ఒకసారి పురూరచక్రవర్తి తన ప్రియురాలైన ఊర్వశితో కలిసి పుష్పకవిమానం మీద విహరిస్తూ సింహాచల సమీపానికి రాగానే పుష్పకం ఆగిపోయింది. కారణం తెలుసుకోవాలని పురూరుడు పుష్పకం దిగి అన్వేషిస్తూంటే ... లక్ష్మీనరసింహస్వామి విగ్రహం కనిపించింది. స్వామి సంకల్పాన్ని అర్థం చేసుకున్న పురూరుడు స్వామిని వేదోక్తవిధ్యుక్తంగా ప్రతిష్ఠ జరిపించాడు. కానీ,స్వామివారి నేత్రజ్వాలలకు భక్తులకు చందనపూత జరిపించాడు పురూరుడు ఆ సంప్రదాయమే నేటికీ కొనసాగుతోంది. స్వామివారు పురూరవ చక్రవర్తికి కనిపించిన రోజు వైశాఖ శుద్ధ తదియ. అనగా అక్షయతృతీయ. అందుకే ఈ అక్షయతదియ నాడు చందనోత్సవం చేసి భక్తులకు స్వామివారి నిజరూపదర్శనం చేసుకునే అవకాశం కలిగిస్తారు.

దురహంకారపరులైన క్షత్రవకుల సర్వస్వాన్ని సంహరించడానికి శ్రీమాహావిష్ణువు ... రేణుక, జమదగ్ని దంపతులకు పరశు రామునిగా జన్మించినదీ ఈ "అక్షయతదియ"నాడే. అందుకే ఈ రోజుకు ఇంతటి ప్రత్యేకత.

"యః కరోతి త్రుతీయామాం
కృష్ణం చందన భూషితం
వైశాఖస్యసితే పక్షే
సయాత్యచ్యుత మందిరమ్"

శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైన వైశాఖ శుక్ల తృతీయ యందు శ్రీకృష్ణునికి చందనామ లేపనం చేసిన భక్తులకు విష్ణుసాలోక్యం కలుగుతుందని ధర్మసింధువు చెప్తుంది.ఈ అక్షయ తదియనాడు జప, హోమ, తర్పణాలతో పితృదేవతలను ఆరాధిస్తే ... వారికి అక్షయ పుణ్యలోకాలు కలుగుతాయని శాస్త్రం చెప్తోంది. భీష్మ ఏకాదశినాడు ఎలాగైతే తర్పణాలు ఇస్తామో ... ఈ అక్షయతదియనాడు పరశురామునికి అర్ఘ్యప్రధానం చేయాలి.

"జామదగ్న్య
మహావీర
క్షత్రియాంతకర ప్రభో
గృహాణార్ఘ్యం
మయాదత్తం కృపయా
పరమేశ్వర"

క్షత్రియులను అంతము చేసిన మహావీరుడవైన పరశురామా! పరమేశ్వరా! నేనిస్తున్న అర్ఘ్యమును దయతో స్వీకరించు" అని భక్తిగా జలాంజలు సమర్పించాలి.

చివరిగా ఒక మాట కొనడమా? దానమా?!

అక్షయ తదియనాడు కనీసం ఒక గ్రాము బంగారమైనా కొనాలని, అలా కొన్నవారి యింట బంగారం అక్షయంగా వృద్ధి పొందుతుందని మనందరి విశ్వాసం. అది నిజమే. కానీ,దానిని అర్థం చేసుకోవడం లోనే చిన్న లోపం.

అక్షయ తదియనాడు తప్పకుండా శక్త్యానుసారం బంగారం కొనాలి. అది కూడా లక్ష్మీరూపం ఉన్న నాణేన్ని కొనాలి. ఆ లక్ష్మీరూపుని శ్రీమహావిష్ణువు సన్నిధిలో ఉంచి షోడశోపచార విధులతో, చందనాను లేపనాదులతో అర్చించి, ఆ బంగారు లక్ష్మీరూపును ఒక సద్బ్రాహ్మణునకు దానం ఇవ్వాలి. ఆ దానం వల్ల దాత గృహంలో సువర్ణం అక్షయమవుతుంది.

ఇందుకు మనందరకూ ఆదిశంకరుల బాల్య సంఘటన ప్రత్యక్ష నిదర్శనం.

బాల శంకరులకు ఓ పేద బ్రాహ్మణి ఓ ఎండు ఉసిరికాయను భిక్షగా వేసి, బంగారు ఉసిరికాయను ప్రతిఫలంగా పొందలేదూ!

ఒక విత్తును నాటితే వందవరికంకులు రావడం లేదూ!

మనం ఏ విత్తనం నాటుతామో అలాంటి ప్రతిఫలాన్నే పొందుతాం.

మనం ఏ దానం చేస్తామో .... అదే ప్రతిఫలాన్ని అక్షయంగా అందుకుంటాం

కనీసం ఈ అక్షయ తదియనాడైనా శక్త్యానుసారం సువర్ణాన్ని కొందాం. సువర్ణదానం చేద్దాం. అక్షయ సంపదలు అందుకుందాం. ఇదే "అక్షయతదియ' 'వెనుకనున్న అంతరార్థం, పరమార్థం.



## అక్షయ తృతీయకి 7 కారణాలు

ఈ రోజులలో అక్షయ తృతీయని కేవలం బంగారం కొనుగోలు చేసేందుకు ఓ మంచి రోజుగానే భావిస్తున్నారు. కానీ ఏ కారణం చేత అక్షయ తృతీయ అంత విశిష్టమైనదో మర్చిపోతున్నారు. మిగతా పండుగలతో సమానంగా అక్షయ తృతీయను గుర్తించేందుకు చాలా కారణాలే కనిపిస్తాయి. వాటిలో కొన్ని ఇవిగో...

– అక్షయ తృతీయ రోజునే త్రేతాయుగం ఆరంభం అయిందని చెబుతారు. ఆ రకంగా ఇదీ ఒక ఉగాదే!

– విష్ణుమూర్తి అవతారమైన పరశురాముడు ఈ రోజే జన్మించారని కొన్ని గ్రంథాలు పేర్కొంటున్నాయి.



– వైశాఖ మాసంలోని రోహిణి నక్షత్రంనాడు కృష్ణుని సోదరుడైన బలరాముడు జన్మించాడని దక్షిణాదివారి నమ్మకం. సాధారణంగా అక్షయ తృతీయ కృత్తిక లేదా రోహిణి నక్షత్రం ఉన్న రోజునే వస్తుంటుంది. కాబట్టి ఈ రోజుని బలరామ జయంతిగా కూడా జరుపుకొంటారు.

– కృష్ణుని చిన్ననాటి చెలికాడైన కుచేలుడు, గుప్పెడు అటుకులు తీసుకుని అక్షయ తృతీయ రోజునే ద్వారకకు చేరుకున్నాడు. ఆ గుప్పెడు అటుకులకి సంతుష్టి చెందిన గోపాలుడు, కుచేలుడు దరిద్రాన్ని తీర్చిన విషయం విదితమే! ఈ రోజున ఎవరైతే కృష్ణుని ప్రార్థిస్తారో, వారిని కూడా ఆ పరమాత్ముడు కుచేలుని పట్ల చూపిన అనుగ్రహాన్నే ప్రసాదిస్తాడని నమ్మకం.

– వేదవ్యాసుడు చెబుతుండగా గణేశుడు మహాభారతాన్ని రాసిన విషయం తెలిసిందే! ఆ ఘట్టం అక్షయ తృతీయ రోజునే మొదలైందని అంటారు. అలా వ్యాసుడు, గణేశుడు ఇద్దరూ కూడా ఈ రోజున పూజనీయులే!

– జైనుల తీర్థంకరుడైన రిషభనాథుడు ఈ రోజునే తన ఉపవాసాన్ని విరమించాడట. ఆ కారణంగా జైనులు కూడా అక్షయతృతీయను ఘనంగా నిర్వహించుకుంటారు.

– లక్ష్మీదేవి కుబేరుడిని సకలసంపదలతో అనుగ్రహించిన రోజు కూడా ఈనాడే అని కొన్ని చోట్ల పేర్కొన్నారు. బహుశా ఈ నమ్మకంతోనే అక్షయ తృతీయ రోజున సంపదలను కొనుగోలు చేసే సంప్రదాయం మొదలై ఉంటుంది.

# సన్‌రైజర్స్ పై ముంబయి ఘన విజయం

## ముంబైకి వరుసగా రెండో విక్టరీ.. సన్ రైజర్స్ కు ఐదో ఓటమి



ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచులో సన్‌రైజర్స్ హైదరాబాద్ పై ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో.. 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్ లో ఆడిన ఏడు మ్యాచుల్లో ముంబయి జట్టుకు ఇది మూడో విజయం. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్.. 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ముంబయి బ్యాటర్లందరూ మంచి ప్రదర్శనే చేశారు. రియాన్ రికెల్టన్ (23 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 31 పరుగులు), రోహిత్ శర్మ (16 బంతుల్లో 3 సిక్సుల సాయంతో 26 రన్స్), విల్ జాక్స్ (26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 36 పరుగులు), సూర్యకుమార్ యాదవ్ (15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 26 రన్స్) రాణించారు. చివర్లో వచ్చిన హార్దిక్ పాండ్య 9 బంతుల్లో ఏకంగా 233.33 స్ట్రైక్ రేటుతో 3 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 21 పరుగులు దూకుడుగా ఆడాడు. విజయానికి 14 బంతుల్లో 2 పరుగులు అవసరమైన నేపథ్యంలో మ్యాచును సిక్స్ బాది ముగిద్దామనుకున్నాడు. కానీ ఇషాన్ కిషన్ కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. ఆ తర్వాత వెంటనే నమన్ ధీర్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. తిలక్ 21 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ప్యాట్ కమిన్స్ 3 వికెట్లు తీయగా.. ఎషాన్ మలింగ 2, హర్షల్ పటేల్ తలో వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ తడబడింది. అభిషేక్ శర్మ (28 బంతుల్లో 7 ఫోర్ల సాయంతో 40), ట్రావిస్ హెడ్ (29 బంతుల్లో 3 ఫోర్ల సాయంతో 28 పరుగులు) చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. ఇషాన్ కిషన్ (3 బంతుల్లో 2 పరుగులు) మళ్లీ నిరాశపరిచాడు. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (21 బంతుల్లో 1 ఫోర్ సాయంతో 19 పరుగులు) బ్యాటింగ్ లో ఫెయిల్ అయ్యాడు. కానీ ఫీల్డింగ్ లో బానే రాణించాడు. ఆఖర్లో హెన్రిచ్ క్లాసెన్ (28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 37 రన్స్) కాసేపు దూకుడుగా ఆడి స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. కానీ దూకుడు ఉన్న అతడిని.. బుమ్రా ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన అనికేత్ వర్మ (8 బంతుల్లో 18), కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (8) కాసేపు దూకుడుగా ఆడి నాటౌట్ గా నిలిచారు. వీరిద్దరు ఆఖరి ఓవర్లలో మూడు సిక్సులు బాదారు. ముంబయి బౌలర్లలో విల్ జాక్స్ 2, ట్రెంట్ బౌల్ట్, బుమ్రా, హార్దిక్ పాండ్య తలో వికెట్ తీశారు. ముంబై ఊహించినట్లుగానే డ్యూ రావడంతో బ్యాటింగ్ ఈజీగా మారిపోయింది. ఆరంభంలో రోహిత్ శర్మ(16 బంతుల్లో 26) సూపర్ టచ్ లో కనిపించాడు. ర్యాన్ రికెల్టన్ (31) వేగంగా ఆడాడు. ఆరంభంలో రోహిత్ తో 32 పరుగులు జోడించిన రికెల్టన్.. జాక్స్ తో కలిసి మరో ఉపయుక్త భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మధ్యలో ర్యాన్ క్యాచౌట్ అయినా, క్లాసెన్ అత్యుత్సాహంతో నాటౌట్ గా బతికిపోయాడు. ఆ తర్వాత రెండు ఫోర్లు బాది, పెవిలియన్ కు రికెల్టన్ చేరాడు. ఈ దశలో జాక్స్ అప్పుడప్పుడు బౌండరీలు బాదుతూ, యాంకర్ ఇన్నింగ్స ఆడగా, సూర్య కుమార్ యాదవ్ (15 బంతుల్లో 26, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) మ్యాచ్ ను త్వరగా ముగించాలని వేగంగా ఆడాడు. వీరిద్దరూ మూడో వికెట్ కు 52 పరుగులు జోడించి ఛేజింగ్ ను సునాయాసం చేశారు. ఆ తర్వత సూర్య ఔటైనా, జాక్స్ తన ప్రతాపం చూపించి, ఔటయ్యాడు. తిలక్ వర్మ (21 నాటౌట్), కెప్టెన్ హార్దిక్ పాండ్యా (21) తో కలిసి జట్టును విజయం వైపు నడిపించి, ఆఖర్లో ఫోర్ కొట్టి జట్టును గెలుపును అందించాడు.

ఇక ముంబై బౌలర్లు బాగా వేసిన పిచ్ పై సన్ బౌలర్లు మాత్రం తేలిపోయారు. ముఖ్యంగా మహ్మద్ షమీ మరోసారి తన వైఫల్యాన్ని చూపించాడు. దీంతో మరో ఓవర్ ఉండగానే తనను సబ్ స్టిట్యూట్ గా పెవిలియన్ కు పంపి, రాహుల్ చాహర్ ను జట్టులోకి తీసుకున్నారు. ఏదేమైనా ఐదో పరాజయంతో సన్.. తన ప్లే ఆఫ్స్ అవకాశాలను కాస్త క్లిష్టం చేసుకుంది.

మ్యాచ్ అనంతరం ఓటమిపై సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మాట్లాడుతూ.. వికెట్ కష్టంగా ఉందని చెప్పాడు. తాము బ్యాటింగ్‌లో కొన్ని తక్కువ పరుగులు చేశామని పేర్కొన్నాడు. "ఈ పిచ్ అంత తేలికగా లేదు. కష్టంగా ఉంది. మేము ఇంకొన్ని పరుగులు చేసి ఉంటే బాగుండేది. ఇక్కడ సాధారణంగా వేగంగా స్కోరింగ్ చేయొచ్చని భావిస్తాం. కానీ అలా జరగలేదు. బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. మమల్ని పూర్తిగా కట్టడి చేశారు. 160 పరుగులు సాధించినప్పటికీ అది తక్కువగానే అనిపించింది. అయితే బౌలింగ్‌లో బానే ప్రదర్శన చేశాం. వికెట్లు తీయాల్సిన అవసరం ఉందని మేము భావించాం. డెత్ ఓవర్లలో మంచి బౌలర్లు ఉన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ ఒకటి రెండు ఓవర్లు వేసేలా ప్లాన్ చేసుకున్నాం. అందుకే రాహుల్ ను పంపించాం. ఫైనల్ చేరాలంటే హోమ్ తో పాటు బయట మైదానాల్లో బాగా ఆడాలి. కానీ దురదృష్టవశాత్తు అది జరగట్లేదు. పుంజుకుని తిరిగి వస్తాం. ప్రతి మ్యాచ్‌లోనూ పరిస్థితిని అంచనా వేయడంపై మేం దృష్టి పెడతాం. మా వాళ్లు పవర్ ప్లేలో జాగ్రత్తగా ఆడారు. అనవసరమైన హిట్టింగ్ చేయలేదు. మా నెక్స్ట్ మ్యాచ్ హోం గ్రౌండ్‌లో జరగుతుంది. ఆ పిచ్ పై మాకు మంచి అవగాహన ఉంది " అంటూ ప్యాట్ కమిన్స్ పేర్కొన్నాడు.

## ముగ్గురు క్రికెటర్లపై వేటు వేసిన బీసీసీఐ




టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ బృందంలో ముగ్గురిపై బీసీసీఐ వేటు వేసింది. అసిస్టెంట్ బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవలె ఆస్ట్రేలియాలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు పేలవ ప్రదర్శన, డ్రెస్సింగ్ రూమ్ లీక్‌ల నేపథ్యంలో ముగ్గురి వేటు పడినట్లు తెలుస్తోంది. ఇక ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా పేలవ ప్రదర్శనతో దారుణంగా విఫలమై 1-3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఫలితంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ సిరీస్‌లో రోహిత్, కోహ్లీ పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచారు. కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ మినహా రాణించలేదు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకున్నాడు. ఇలా ఈ సిరీస్‌లో ఎనిమిది సార్లు అతడు పెవిలియన్ బాట పట్టాడు. ఇక ఈ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అతడు ఆడిన మూడు టెస్టుల్లో చేసిన మొత్తం పరుగులు 31 మాత్రమే చేశాడు. ఈ క్రమంలోనే ఆటతీరుపై సమీక్ష చేపట్టిన బీసీసీఐ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. రాహుల్ ద్రవిడ్ అనంతరం భారత క్రికెట్ ప్రధాన కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టాడు. ఆ తర్వాత తనకు సహాయం అందించేందుకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు, బౌలింగ్ కోచ్‌ను తీసుకున్నాడు. అభిషేక్ నాయర్‌తో పాటు నెదర్లాండ్ ఆటగాడు రైన్ టెన్ దస్కతేను అసిస్టెంట్ కోచ్‌లుగా పెట్టుకున్నాడు.

దక్షిణాఫ్రికా బౌలర్ మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా ఎంపికచేసుకున్నాడు. అయితే, ఫీల్డింగ్ కోచ్‌గా అంతకుముందున్న దిలీప్‌ను కొనసాగించాడు. నాయర్, దస్కతే ఇద్దరూ గంభీర్‌తో కలిసి ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో కలిసి పనిచేశారు. అయితే, తాజా నిర్ణయంపై గౌతమ్ గంభీర్ నిర్ణయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. గంభీర్ కచ్చితంగా సపోర్ట్ స్టాఫ్ కావాలంటే బీసీసీఐ ఏం చేస్తుందో వేచి చూడాలని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



## జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నా..

ఐపీఎల్ 2025లో భాగంగా మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఆర్సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ తలపడేందుకు రెడీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ కీలక పేసర్ అర్షదీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ జట్టుతో తన ప్రయాణం ఎలా సాగుతోంది, కెరీర్ ప్రారంభంలోనే జట్టు తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగించింది, సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్ కు తాను ఎలా ఫీల్ అవుతాడో అన్నీ చెప్పుకొచ్చాడు. 'కాండిడ్ విత్ కింగ్స్' అనే కార్యక్రమంలో వీటి గురించి మాట్లాడాడు. తన కెరీర్ ప్రారంభ దశ నుంచే జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నట్లు అర్షదీప్ సింగ్ తెలిపాడు. "పంజాబ్ కింగ్స్‌కు వచ్చిన తొలి సంవత్సరం మినహా.. ఆ తర్వాత అంత నాకు నేను ఓ సీనియర్ లా భావిస్తూ కెరీర్ లో ముందుకు సాగాను. గత ఏడు సంవత్సరాలుగా ఈ జట్టుతో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. తొలి ఏడాది గడిచాక.. నాకు పెద్ద బాధ్యతలు అప్పగించారని నాకు నేనే అనుకుంటూ ఆడటం ప్రారంభించాను. ఇది నన్ను ఆటగాడిగా, వ్యక్తిగా ఎదగడానికి ఎంతగానో సాయపడింది." అని పేర్కొన్నాడు.కెరీర్ ప్రారంభంలోనే వృద్ధి చెందడం.. ఆట పట్ల తన విధానాన్ని, దృక్పథాన్ని ఎంతో మార్చిందని.. ముఖ్యంగా తీవ్ర ఒత్తిడి పరిస్థితుల్లో ఎలా ఉండాలనేది నేర్పించిందో వివరించాడు: "నా పాత్రలో వృద్ధి, కెరీర్ లో ఎదుగుదల త్వరగా వచ్చింది. దీంతో కీలక సమయాల్లో తప్పులు ఎలా చేయకుండా ఉండాలో తెలుసుకున్నాను. పక్కా ప్రణాళిక ప్రకారం పని చేయకపోతే జట్టు తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందని తెలుసుకున్నాను. అందుకే తక్కువ సమయంలోనే బాధ్యతాయుతంగా మారి, నన్ను నేను సీనియర్‌గా భావించుకోవడం, వారిలా ఆలోచించడం ప్రారంభించాను." అని చెప్పుకొచ్చాడు.సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌ను తాను ఎలా స్వీకరిస్తాడో చెప్పాడు అర్షదీప్ సింగ్. "నా కెరీర్‌లో ఎన్నో ఎత్తులు, పతనాలు చూశాను. చాలా తక్కువ సమయంలోనే పెద్ద విజయాల్ని చూశాను, అలానే క్లిష్ట పరిస్థితుల్తని చూశాను. అయితే ఈ ట్రోల్స్ నాకు ఎంతో ఫన్నీగా, ఎంటర్‌టైనింగ్‌గా ఉంటాయి. వారి క్రియేటివిటీ, మీమ్స్ చూసి తెగ నవ్వుతుంటాను. ఆ మీమ్స్‌ను, మెసేజెస్‌ను సేవ్ చేసుకుని తర్వాత ఉపయోగించాలనుకునేవాడిని. కానీ ఇప్పుడు వాటిని పెద్దగా పట్టించుకోను. అయినా కూడా మీమర్స్, ట్రోలర్స్ క్రియేటివిటీ చూసి నవ్వుకుంటూ ఎంజాయ్ చేస్తుంటాను. " అని చెప్పారు.

## మ్యాచ్ ను ములుపుతిప్పిన స్టార్క్



నరాలు తెగే ఉత్కంఠ మధ్య బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ ను మలుపు తిప్పిన బౌలర్ గా మిషెల్ స్టార్క్ ను అభివర్ణించవచ్చు. మ్యాచ్ ఆఖరి ఓవర్ బౌల్ చేసిన స్టార్క్.. రాజస్తాన్ రాయల్స్ బ్యాటర్లను అద్భుతంగా కట్టడి చేశాడు. విజయానికి చివరి ఓవర్లో కేవలం 9 పరుగులు కావాల్సి ఉండగా, ఎక్కువ భాగం యార్కర్లు, టైట్ బౌలింగ్ తో 8 పరుగులే ఇచ్చాడు. దీంతో నాలుగేళ్ల తర్వాత ఐపీఎల్లో ఒక మ్యాచ్ టై అయ్యి, సూపర్ ఓవర్ కు దారి తీసింది. ఈ సూపర్ ఓవర్లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్స్ కేవలం 11 పరుగులే చేసింది. అనంతరం సెకండ్ బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బ్యాటర్లు నాలుగు బంతుల్లోనే టార్గెట్ ను ఫినిష్ చేశారు. దీంతో ఈ మ్యాచ్ ను ఢిల్లీ కైవసం చేసుకుంది. ఈక్రమంలో ఐదు విజయాలతో పాయింట్ల పట్టికలో తొలి స్థానాన్ని దక్కించుకుంది. ఇక చివరి ఓవర్, తర్వాత సూపర్ ఓవర్లో కలిపి మూడు రనౌట్లు రాయల్స్ కొంపముంచాయి. ముందుగా 20వ ఓవర్ ఐదో బంతికి రెండు పరుగులకు అవకాశమున్నా, ధ్రువ్ జురెల్ దాన్ని తిరస్కరించాడు. ఆ తర్వాత బంతిని స్టార్క్ యార్కర్ వేయగా, కేవలం ఒక్క పరుగుకే అవకాశముంది. రెండో పరుగు కోసం ప్రయత్నించిన జురెల్ రనౌటయ్యాడు. ఇక సూపర్ ఓవర్ లో తొలి మూడు బంతులకు 9 పరుగులు సాధించిన రాయల్స్ కు నోబాల్ రూపంలో అనుకోని వరం వచ్చింది. తర్వాతి బంతి ఫ్రీ హిట్ కాగా, స్టార్క్ దాన్ని వైడ్ గా వేశాడు. ఈ బంతికి లేని పరుగుకు ప్రయత్నించి రియాన్ పరాగ్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాతి బంతికి స్ట్రైక్ కి వచ్చిన హిట్ మెయర్ .. బంతిని బౌండరీ లైన్ వద్దకు పంపి, రెండు పరుగులకు ప్రయత్నించాడు. అయితే కాస్త ఉదాసీనంగా పరిగెత్తిన యశస్వి జైస్వాల్ రనౌటయ్యాడు. ఇక పరాగ్, జైస్వాల్ రనౌట్లను చేసి మరోసారి మ్యాచ్ ను స్టార్క్ మలుపు తిప్పాడు. ఈ మ్యాచ్ లో కేవలం ఒక్క వికెట్ తీసిన స్టార్క్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరుజట్లు కలిపి దాదాపు మూడు అర్ధ సెంచరీల వరకు నమోదైనా స్టార్క్ నే ఈ అవార్డు వరించింది. 20 వ ఓవర్ తోపాటు సూపర్ ఓవర్ ను అద్భుతంగా బౌలింగ్ చేయడం, రెండు రనౌట్లలో పాలు పంచుకోవడంతో మిషెల్ నే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా ఎంపిక చేశారు. మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ.. తమ జట్టు యంగ్, అనుభవజ్ఞులతో నిండి ఉందని, జట్టులో మంచి వాతావరణం ఉందని స్టార్క్ ఆనందం వ్యక్తం చేశాడు. కెప్టెన్ గా అక్షర్ పటేల్ జట్టును అద్భుతంగా నడిపిస్తున్నాడని, కుల్దీప్ యాదవ్ సూపర్ గా బౌలింగ్ చేస్తున్నాడని, ట్రిస్టన్ స్టబ్స్, కేఎల్ రాహుల్ ల అనుభవం చాలా ఉపయోగ పడుతోందని ప్రశంసించాడు. ఇక ఈ మ్యాచ్ లో విజయం ద్వారా ఈ సీజన్ లో ఐదో గెలుపును నమోదు చేసిన తొలి జట్టుగా నిలిచిన ఢిల్లీ.. పాయింట్ల పట్టికలో టాప్ లేపింది.

### స్టార్క్ వల్లే ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచాం: ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్

మిచెల్ స్టార్క్ అద్భుత బౌలింగ్‌తోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. అద్భుతమైన యార్కర్లతో మిచెల్ స్టార్క్ తమకు విజయాన్ని అందించాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం సూపర్ ఓవర్‌కు దారి తీసిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన అక్షర్ పటేల్.. ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో గెలవడం సంతోషంగా ఉందని చెప్పాడు.'అంతా బాగుంది. ముగింపు అదిరింది. మాకు దక్కిన ఆరంభం.. పవర్ ప్లేలో మేం ధారళంగా పరుగులివ్వడంతో.. మేం కాస్త దూకుడుగా బ్యాటింగ్ చేయాల్సిందని నేను భావించా. కానీ టైమ్ ఔట్‌లో కేఎల్ రాహుల్, పోరెల్.. పిచ్ బ్యాటింగ్‌కు కఠినంగా ఉందని చెప్పారు. 12, 13వ ఓవర్‌లో మాకు మూమెంటమ్ లభించింది. చివరికి మేం మంచి లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచాం. వికెట్ కాస్త స్టిక్కీగా ఉంది. కొత్త బ్యాటర్లకు వేగంగా పరుగులు చేయడం కష్టమైంది.రాజస్థాన్ పవర్ ప్లేలో వేగంగా పరుగులు చేసింది. దాంతో మాలో కాస్త ఆందోళన నెలకొంది. మేం వెంటనే టైమ్ ఔట్ తీసుకున్నాం. మా వాళ్లకు ఒక్కటే చెప్పా. ఈ లక్ష్యాన్ని చేధించడం వారికి అంత సులువు కాదు. బౌండరీలు కొట్టడం చాలా కష్టం. కాబట్టి మనం మనమీద నమ్మకం ఉంచి వికెట్ తీసే ప్రయత్నం చేయాలి. నేను చెప్పినట్లుగానే సెట్ బ్యాటర్లు ఔటైన తర్వాత మాకు కొన్ని వికెట్లు దక్కాయి. కొత్త బ్యాటర్లు కంగారు పడ్డారు. వేగంగా పరుగులు చేయాలనే ఆలోచనతో మూల్యం చెల్లించుకున్నారు.ఈ ఏడాది నేను పెద్దగా రాణించలేదు. కానీ జట్టు విజయాలు సాధిస్తుండటంతో నా ఆత్మవిశ్వాసం సన్నగిల్ల లేదు. కానీ నేను నాయకుడిగా జట్టు విజయాల్లో భాగం కావాలని భావించాను. నేను నా విధానంపై ఫోకస్ పెట్టాను. దాంతో ఈ రోజు బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించగలిగాను. ఫైనల్ ఓవర్‌లో స్టార్క్ మాత్రమే రాణించగలడని నేను నమ్మాను. అతనే మమ్మల్ని గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అతను 20వ ఓవర్‌తో పాటు సూపర్ ఓవర్ బౌలింగ్ చేశాడు. 12 బంతులకు 12 యార్కర్లు వేసాడు. అందుకే అతను ఆస్ట్రేలియా లెజెండ్ అయ్యాడు. గత మ్యాచ్ ఓడిపోవడం మాకు కలిసొచ్చింది.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు.18వ ఓవర్‌లో క్రీజులో సెట్ అయిన నితీష్ రాణాను ఔట్ చేసి మిచెల్ స్టార్క్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ ఓవర్‌లో 8 పరుగులు మాత్రమే ఇచ్చిన అతను ఆఖరి ఓవర్‌లో 9 పరుగులు ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కచ్చితమైన యార్కర్లతో మ్యాచ్‌ను టైగా మార్చాడు. సూపర్ ఓవర్‌లోనూ యార్కర్లతో రాజస్థాన్ బ్యాటర్లను ఒత్తిడికి గురి చేసి ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 188 పరుగులు చేసింది. అభిషేక్ పోరెల్(37 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 49), కేఎల్ రాహుల్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/32) రెండు వికెట్లు తీయగా.. మహీష్ తీక్షణ(1/40), వానిందు హసరంగా(1/38) చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 188 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51), నితీష్ రాణా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్(1/23), కుల్దీప్ యాదవ్(1/33), మిచెల్ స్టార్క్(1/36) తలో వికెట్ తీసారు.

## సూర్య, శ్రేయస్, పృథ్వీషా తప్పనిసరిగా ఆడాల్సిందే



ముంబై క్రికెట్ అసోసియేషన్ సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ సహా ముంబై ఆటగాళ్లందరికీ కొత్తగా ఆదేశాలను జారీ చేసింది. ఇక నుంచి ముంబై తరపున క్రికెట్ ఆడే ఆటగాళ్లందరూ ముంబై టీ20 లీగ్‌లో పాల్గొనడం తప్పనిసరి అని ఎంసీఏ తెలిపింది. ఐపీఎల్ ఆవిర్భావం తర్వాత ఎన్నో టీ20 లీగ్ లు పుట్టుకొచ్చిన సంగతి తెలిసిందే. ముంబై టీ20 లీగ్ కూడా అలాంటిదే. ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా గత రెండు సీజన్లుగా టీ20 ముంబై లీగ్ ను నిర్వహిస్తోంది. ఈక్రమంలోనే మే 26 నుంచి జూన్ 5 వరకు మూడో ఎడిషన్ నిర్వహించేందుకు ఎంసీఏ షెడ్యూల్ ను ఖరారు చేసింది. టీ20 ముంబై లీగ్ కు సంబంధించి ఈ సీజన్ ను ప్రత్యేకంగా నిలిపిందుకు గానూ.. దేశవాళీ క్రికెట్ లో ముంబైకి ఆడుతున్న టీమిండియా స్టార్లందరినీ రంగంలోకి దింపాలని నిర్ణయించుకుంది.ఈ క్రమంలోనే అజింక్య రహానే, సూర్య కుమార్, శ్రేయాస్ అయ్యర్, శివం దూబే, పృథ్వీ షా వంటి ఆటగాళ్లు ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక కాకపోతే, వారు ఈ లీగ్ లో ఆడాల్సి ఉంటుందని ముంబై క్రికెట్ అసోసియేషన్ కొత్త ఆర్డర్ జారీ చేసింది. వీలైతే రోహిత్ శర్మను కూడా రంగంలోకి దింపి ఈ టీ20 ముంబై లీగ్ కు మరింత ప్రాచుర్యం కల్పించాలని యోచనలో ముంబై క్రికెట్ అసోసియేషన్ ఉన్నట్లు తెలుస్తోంది. ముంబై క్రికెట్ అసోసియేషన్ అందరు ఆటగాళ్లు టీ-20 ముంబై లీగ్‌లో ఆడటం తప్పనిసరి చేసింది. భారత జాతీయ జట్టులో భాగమైన సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్, శివం దూబే సహా అందరు ఆటగాళ్లను కూడా ఈ లీగ్‌లో ఆడాలని ఆదేశించారు. దీనికి సంబంధించి ఎంసీఏ ఒక ప్రకటన విడుదల చేస్తూ, "ముంబైలోని అందరు భారత ఆటగాళ్లు టీ-20 ముంబై లీగ్‌లో ఆడవలసి ఉంటుందని సమాచారం అందింది. ఈ లీగ్ ఐపీఎల్ తర్వాత వెంటనే ప్రారంభం కానుంది. భారత జట్టు తరపున ఆడుతున్న లేదా గాయపడిన ఆటగాళ్లకు మాత్రమే మినహాయింపు ఇవ్వబడుతుంది" అని పేర్కొంది. టీ20 ముంబై లీగ్‌లో ఆడే ప్రతి భారతీయ ఆటగాడికి రూ.15 లక్షలు ఇస్తామని.. ఇది వేలంలో వచ్చిన డబ్బు నుంచి వేరుగా ఉంటుందని ఎంసీఏ తెలిపింది. "టోర్నమెంట్‌లో పాల్గొన్నందుకు భారత ఆటగాళ్లకు అసోసియేషన్ విడిగా రూ. 15 లక్షలు ఇస్తుంది. ఇది కాకుండా, వారు వేలం నుండి విడిగా సంపాదిస్తారు. మేము బేస్ ధర, ఇతర వివరాలపై పని చేస్తున్నాము" అని ఎంసీఏ తెలిపింది. రాబోయే లీగ్‌లో పాల్గొనడానికి దాదాపు 2800 మంది స్థానిక ఆటగాళ్లు నమోదు చేసుకున్నారు. టీ-20 ముంబై లీగ్ వేలం మే నెలలో జరగనుంది. మే 26 నుండి టోర్నమెంట్‌ను ప్రారంభించాలని అసోసియేషన్ పరిశీలిస్తోంది, దీని టైటిల్ మ్యాచ్ జూన్ 5 న జరగవచ్చు.

# 'డియర్ ఉమ' చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి..

## నిర్మాత, రచయిత, హీరోయిన్ సుమయ రెడ్డి

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా బుధవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..

రచయిత, నిర్మాత, హీరోయిన్ సుమయ రెడ్డి మాట్లాడుతూ .. 'అనంతపూర్ నుంచి వచ్చినందుకు చాలా గర్వంగా ఉంది. కొబ్బరికాయ కొట్టినప్పటి నుంచి గుమ్మడి కాయ కొట్టే వరకు సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. మీడియానే మా ఈవెంట్‌కు ముఖ్య అతిథి. సాయి రాజేష్ గారు నేను చెప్పాల్సిందంతా చెప్పేశారు. తెలుగమ్మాయిలు ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎక్కువగా వస్తున్నారు. నేను ఓ అడుగు ముందుకు వేసి సినిమాని నిర్మించాను. అందరూ నాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. నేను రాసిన, తీసిన షార్ట్ ఫిల్మ్‌కు మంచి ఆదరణ దక్కింది. ఆ తరువాత సాయి రాజేష్ గారితో మళ్లీ డియర్ ఉమకు పని చేశాం. నాకు అండగా నిలిచిన మధు, చక్రవర్తిలకు థాంక్స్. నవీన్ గారి వల్లే రదన్ గారు మా ప్రాజెక్టులోకి వచ్చారు. ప్రతీ ఒక్కరూ వారి వారి డ్రీమ్ ప్రాజెక్టుకి పని చేసినట్టుగానే వర్క్ చేశారు. ప్రతీ మగాడి విజయం వెనుక ఆడది ఉన్నట్టే.. ప్రతీ అమ్మాయి విజయం వెనకాల ఓ అబ్బాయి ఉంటాడు. నగేష్ ఈ ప్రాజెక్ట్ స్టార్టింగ్ నుంచీ నాతో పాటే ఉన్నారు. మీ కోసం మీరు నిలబడకపోతే, మీ కోసం ఎవరూ నిలబడరు. ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్ట్‌ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాను. ఏప్రిల్ 18న మా చిత్రం థియేటర్లోకి రాబోతోంది. అందరూ చూసి సినిమాని విజయవంతం చేయండి' అని అన్నారు.

పృథ్వీ అంబర్ మాట్లాడుతూ .. 'డియర్ ఉమ సినిమాకు పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఎంతో సపోర్ట్ చేసిన టీంకు థాంక్స్. నా దియా చిత్రాన్ని ఇక్కడ అందరూ ఆదరించారు. మొదట్లో తెలుగు అంతగా అర్థం అయ్యేది కాదు. ఇప్పుడు తెలుగు నేర్చుకుంటున్నాను. సుమయ రెడ్డి ఈ చిత్రం కోసం చాలా కష్టపడింది. డియర్ ఉమ సినిమాను ఏప్రిల్ 18న అందరూ చూడండి' అని అన్నారు.

డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ .. 'డియర్ ఉమ చిత్రం కోసం మా టీం అంతా చాలా కష్టపడింది. బుర్రకథ చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్ గా పని చేశాను. అక్కడే సుమయ రెడ్డి గారిని కలిశాను. ఆ తరువాత ఓ షార్ట్ ఫిల్మ్‌కి పని చేశాం. కరోనా టైంలో సుమయ రెడ్డి గారు ఓ కథ



రాశారు. అది నాకు చాలా నచ్చింది. అలా డియర్ ఉమ చిత్రం మొదలైంది. మేం ఈ కథను నమ్మి చాలా మంది వద్దకు తిరిగాం. కానీ కథలో చాలా మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చింది. అందుకే సుమయ రెడ్డి గారే స్వయంగా నిర్మించేందుకు ముందుకు వచ్చారు. సమాజానికి ఓ సందేశాన్ని ఇవ్వాలని ఆమె సినిమాను నిర్మించారు. ఆ తరువాత ఒక్కొక్కరిగా టీంలోకి వచ్చారు. రాజ్ తోట గారి కెమెరా వర్క్ అందరికీ నచ్చుతుంది. రదన్ గారి సంగీతం అద్భుతంగా వచ్చింది. సుమయ రెడ్డి గారి నటన, పృథ్వీ అంబర్ గారి యాక్టింగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. మా చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. మా వెనకాల ఎవ్వరూ లేదు. మాకు మీడియా, ఆడియెన్స్ సపోర్ట్ కావాలి. సమాజానికి ఈ సినిమా అవసరం ఉంది. అందుకే చిత్రాన్ని తీశాం. డియర్ ఉమ సినిమాను అందరూ తప్పకుండా చూడండి' అని అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నితిన్ సాయి చంద్రారెడ్డి మాట్లాడుతూ .. 'మా అక్క సుమయా రెడ్డి డియర్ ఉమ అనే మంచి సందేశాత్మక చిత్రాన్ని తీశారు. ఇలాంటి గొప్ప చిత్రాలు ఈ మధ్య రావడం లేదు. ఇంత మంచి ప్రాజెక్టులో భాగమైనందుకు ఆనందంగా ఉంది' అని అన్నారు.

లైన్ ప్రొడ్యూసర్ నగేష్ మాట్లాడుతూ .. 'సుమయ రెడ్డి నాకు మంచి స్నేహితురాలు. తన డ్రీమ్స్ గురించి, తన స్టోరీ గురించి ఎప్పుడూ చెబుతుండేవారు. డియర్ ఉమ చిత్రం కోసం ఆమె చాలా కష్టపడ్డారు. ఇంత మంచి చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

జ్యోతి రెడ్డి మాట్లాడుతూ .. 'నా కూతురు సుమయ రెడ్డి తీసిన డియర్ ఉమ చాలా బాగా వచ్చింది. హీరోయిన్, ప్రొడ్యూసర్, రైటర్ అయిన సుమయ రెడ్డి నాకు రోల్ మోడల్. పదేళ్ల నుంచి కష్టపడుతూ ఈ స్థాయికి వచ్చింది. ఎవరి కోసమో ఎదురుచూడకుండా కష్టపడి పైకి వచ్చింది. డియర్ ఉమ సినిమాను ఏప్రిల్ 18న అందరూ చూడండి' అని అన్నారు.

కమెడియన్ పృథ్వీ మాట్లాడుతూ .. 'సాయి రాజేష్ అద్భుతంగా డియర్ ఉమ చిత్రాన్ని తీశారు. సుమయా రెడ్డి గారు ఇచ్చిన కథ నిజంగానే అద్భుతంగా ఉంటుంది. ఆ కథను మరింత అద్భుతంగా తీశారు. అప్పట్లో వెంకటేష్ బాబు గణేష్ సినిమా అందరికీ గుర్తుండిపోతుంది. అందులో హాస్పిటల్ వ్యవస్థను చూపించారు. డియర్ ఉమ చిత్రంలోనూ అలాంటి కాన్సెప్ట్ ఉంటుంది. ఈ చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. అందరికీ అవగాహన కల్పించేలా ఈ చిత్రం ఉంటుంది. ఈ మూవీని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

లిరిసిస్ట్ పూర్ణాచారి మాట్లాడుతూ .. 'డియర్ ఉమ చిత్రంలో మంచి పాటలు రాసే అవకాశం వచ్చింది. సెల్ఫ్ మోటివ్ చేసుకునేలా పాటను రాసే ఛాన్స్ వచ్చింది. రదన్ గారి సంగీతం, కార్తీక్ గారి గాత్రం అందించడం ఆనందంగా ఉంది. ఓ మంచి సందేశాన్ని ఇవ్వాలని నిర్మాత సుమయ రెడ్డి గారు, దర్శకుడు రాజేష్ గారు ఈ చిత్రాన్ని తీశారు. డియర్ ఉమ చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

# విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలతో అందరికీ కనెక్ట్ అయ్యే చిత్రం 'మధురం' : హీరో ఉదయ్ రాజ్

ఆచార్య, ఆర్ఆర్ఆర్ లాంటి పలు క్రేజీ చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి.. 'మధురం' చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నారు ఉదయ్ రాజ్. రాజేష్ చికిలే దర్శకత్వం వహించారు. వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా నటించింది. శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై యం.బంగార్రాజు నిర్మించారు. 'ఎ మెమొరబుల్ లవ్' ట్యాగ్ లైన్‌తో టీనేజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 18న శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ చిత్ర విశేషాలను గురించి ఇలా ముచ్చటించారు.

"చిన్నప్పట్నుంచీ చిరంజీవి గారిపై ఇష్టం ఉండేది. ఆయన స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చాను. తర్వాత 'ఆచార్య' షూటింగ్ టైమ్‌లో ఆయన మాట్లాడటం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. 12 ఏళ్లగా ఇండస్ట్రీలో ఉన్నా. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా వర్క్ చేశా. చాలా సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గా నటించాను. బంగార్రాజు గారి సపోర్ట్‌తో 'మధురం' చిత్రంలో హీరోగా చేశా. దర్శకుడు రాజేష్ చికిలేతో నాకు ఎప్పట్నుంచో పరిచయం ఉంది. ఆయన ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యాను. నైంటీస్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఇది. పదవ తరగతి అమ్మాయి, తొమ్మిదో తరగతి అబ్బాయి మధ్య నడిచే ప్రేమకథ చాలా అందంగా ఉంటుంది. ఇందులో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తాను. చిన్న పిల్లాడిగా, స్కూల్ స్టూడెంట్‌గా, మిడిల్ ఏజ్ వ్యక్తిగా మూడు గెటప్స్ వేయడానికి చాలా కష్టపడ్డా. కొన్ని సీన్లలో కొంచెం చబ్బీగా కనిపిస్తా. మళ్లీ సన్నగా అవడం కోసం ఫుడ్ తినడం మానేసి కొన్ని రోజులు కేవలం నీళ్లు మాత్రమే తాగాను. డైరెక్టర్ గారు, నేను చదువుకుంది జెడ్‌పీహెచ్ స్కూల్‌లోనే కావడంతో అప్పటి విశేషాలను గుర్తు చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించాం. నైంటీస్‌లో స్కూల్స్ ఎలా ఉండేవి, అప్పటి పిల్లలు ఎలా బిహేవ్ చేశారనే వాటిపై కొన్ని రీసెర్చ్‌లు చేశాం. స్కూల్‌కి సైకిల్ వేసుకెళ్లి.. అమ్మాయి ముందు బ్రేక్ కొట్టడం, చేతులు వదిలేసి తొక్కడం లాంటి సీన్లతో పాటు విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. 90ల జనరేషన్‌కు పాత విషయాలను గుర్తుచేసేలా సినిమా ఉంటుంది. ఇందులో కథే హీరో అని భావిస్తారు. షూటింగ్ అంతా లైవ్ లొకేషన్‌లో చేశాం.


హీరోయిన్‌గా తెలుగమ్మాయిని తీసుకోవాలనుకున్నా.. కొన్ని ప్రయత్నాలుచేశాం కానీ కుదరలేదు. అయితే వైష్ణవి సింగ్ మాత్రం చాలా బాగా పెర్ఫార్మ్ చేసింది. మధు, రామ్‌ల ప్రేమాయణమే ఈ మధురం చిత్రం. దర్శకుడు రాజేష్ చికిలే ఈ కథను చాలా అందంగా తీర్చిదిద్దారు.

నాకు ఏదీ అంత ఈజీగా రాలేదు. చాలా కష్టపడితే కానీ అవకాశాలు వచ్చాయి. ఈ సినిమా విషయంలోనూ కొన్ని సమస్యలు ఫేస్ చేశాను. కానీ నిర్మాత బంగార్రాజు గారు అన్ని విషయాల్లో సపోర్ట్‌గా నిలిచి నాకు ధైర్యాన్ని ఇచ్చారు. నాతో పాటు దర్శకుడు రాజేష్, మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ గారితో సహా అంతా కొత్త వాళ్లమైనా అందర్నీ ఎంకరేజ్ చేస్తూ చాలా డేరింగ్‌గా ఈ చిత్రాన్ని నిర్మించారు. టీజర్, ట్రైలర్ చూసిన వాళ్లు చాలా ప్లెజెంట్‌గా ఉందని కాంప్లిమెంట్ ఇవ్వడం చాలా ఆనందంగా అనిపించింది. అలాగే పాటలకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. వెంకీ వీణ గారు అద్భుతమైన సంగీతం అందించారు. సినిమాపై నమ్మకంతో నిర్మాత బంగార్రాజు గారే సొంతంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా విషయంలో చాలా మంది నాకు సపోర్ట్‌గా నిలిచారు. ముందుగా విశ్వక్ సేన్ గారు పోస్టర్ లాంచ్ చేశారు. తర్వాత నితిన్ గారు టీజర్‌ను, వీవీ వినాయక్ గారు ట్రైలర్‌ను విడుదల చేసి సపోర్ట్‌గా నిలిచారు. వినాయక్ గారిని కలవడం, ఆయన నా గురించి చెప్పిన మాటలు నాకు చాలా ఆనందాన్ని ఇచ్చాయి. హీరోనే కాకుండా ఎలాంటి పాత్రలు చేయడానికికైనా నేను సిద్ధంగా ఉంటాను. ఎలాంటి చిన్న రోల్ అయినా చేస్తాను.



# రజనీ కూలీకి తెలుగులో డిమాండ్

సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీక్రి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృందం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉ ంటుంది.






# డా. చంద్ర ఓబులరెడ్డి చేతుల మీదుగా 'ఏ ఎల్ సీ సీ' సినిమా ట్రెయిలర్ రిలీజ్!

సినీ అభిమానులకు సంతోషకరమైన వార్త! యెల్ ఆర్ ఫిల్మ్ సర్క్యూట్స్ బ్యానర్‌పై లీలాధర్ రావు కోలా దర్శకత్వంలో రూపొందిన 'ఏ ఎల్ సీ సీ' (ఓ యూనివర్సల్ బ్యాచిలర్) సినిమా ట్రెయిలర్ విడుదలైంది. కడపలోని కే.ఎస్.ఆర్.ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత డా. చంద్ర ఓబులరెడ్డి ట్రెయిలర్‌ను రిలీజ్ చేశారు.
ట్రెయిలర్ చూసిన ప్రేక్షకులు సినిమాను థియేటర్లలో చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. దర్శకుడు లీలాధర్ రావు కోలా, హీరో జె.పి నవీన్‌లకు ఈ చిత్రం విజయాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తమైంది. అదే సందర్భంలో, లీలాధర్ రావు తండ్రి జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన శివానంద స్మరణ కార్యక్రమంలో వీరిద్దరినీ సన్మానించారు.ఈ కార్యక్రమానికి కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, చిత్ర యూనిట్ సభ్యులతో సహా సుమారు 6,000 మంది హాజరయ్యారు. త్వరలో ఈ 'ఏ ఎల్ సీ సీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమాని ఏప్రిల్ 25 వ తేదీన రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



# అమెజాన్ ప్రైమ్ వీడియోలో 'నేను-కీర్తన' చిత్రానికి అద్భుతమైన స్పందన

ఓటీటీలోనూ ఆకట్టుకుంటోన్న 'నేను-కీర్తన' లింక్ ద్వార చిత్రాన్నీ చూడవచ్చు చిమటా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం 'నేను-కీర్తన'. చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఏ) సమర్పణలో, చిమటా లక్ష్మీ కుమారి నిర్మించారు. గత ఏడాది ఆగస్టు 30న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మంచి ఆదరణ దక్కింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఏప్రిల్ 16 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. 99 రూపాయల రెంట్‌తో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వస్తోంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వ్యూస్ రాబట్టుకుంది. లవ్, సెంటిమెంట్, యాక్షన్, రొమాన్స్ ,కామెడీ, హర్రర్ తో పాటు అన్ని ఎలిమెంట్స్‌తో మల్టీ జానర్ మూవీగా చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) ఈ చిత్రాన్ని రూపొందించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్ కావడంతో ఈ చిత్రానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతున్నారు. జానీ పాత్రలో రమేష్ బాబు నటించిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. జానీ అన్యాయాలను ఎదురించే యువకుడిగా, అపాదలో ఉన్న వారికి సాయం చేసే వ్యక్తిగా నటించారు. అయితే ఓ విషయంలో తను శత్రువులతో పోరాడాల్సి వస్తుంది. అదే టైమ్‌లో జానీ లైఫ్‌లోకి కీర్తన వస్తుంది. ఇద్దరి మధ్య మొదలైన స్నేహం ప్రేమగా మారుతుంది. కీర్తన ప్రమాదంలో ఉన్న విషయం జానీకి తెలుస్తుంది. ఆ ప్రమాదం నుంచి కీర్తను జానీ ఎలా బయటకు తీసుకువచ్చాడనేది చాలా ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. కుల్లు మనాలిలో చిత్రీకరించిన పాత్రలు , యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్ గా ఉన్నాయి. ఊహించని మలుపులతో కథను హర్రర్ వైపుకు తీసుకెళ్ళాడు దర్శకుడు. రిషిత, మేఘన హీరోయిన్లుగా నటించి అందరినీ ఆకట్టుకున్నారు. రేణు ప్రియా, సంధ్య, జీవా, విజయ్ రంగరాజ్, జబర్ధస్త్ అప్పారావు, జబర్ధస్త్ సన్నీ తదితరలు ఇతర పాత్రల్లో మెప్పించారు. ఈ చిత్రం ఐఎమ్‌డీబీలో 8.9 రేటింగ్‌ను సొంతం చేసుకుంది. బుక్‌మైషోలో 9.3 రేటింగ్‌ను సొంతం చేసుకుంది.

చిత్రం : నేను–కీర్తన
నటీనటులు : చిమటా రమేష్ బాబు, రిషిత, మేఘన, రేణు ప్రియా, సంధ్య, జీవా, విజయ్ రంగరాజ్, జబర్ధస్త్ అప్పారావు, జబర్ధస్త్ సన్నీ, మంజునాథ్ తదితరులు
బ్యానర్ : చిమటా ప్రొడక్షన్స్
సమర్పణ : చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఏ)
నిర్మాత : చిమటా లక్ష్మీ కుమారి
రచయిత, దర్శకులు : చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్)
ఫైట్స్ : నూనే దేవరాజ్
సినిమాటోగ్రఫీ : కె రమణ
ఎడిటర్ : వినయ్ రెడ్డి బండారపు
మ్యూజిక్ : ఎం.ఎల్ రాజా
వి.ఎఫ్.ఎక్స్ : ఎ.నవీన్
కొరియోగ్రఫీ: అమిత్ కుమార్




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756